http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 24 జనవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad


## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## రెండు రాష్ట్రాల మధ్య మళ్లీ జగడం



- తెలుగు రాష్ట్రాల మధ్య నీళ్ల పంచాయతీపై సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం
- తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం పెద్దన్న పాత్రను పోషిస్తోంది
- కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 13న విచారణ జరగనుంది.
- 2023 అక్టోబర్ 23వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.



## రాహుల్ గాంధీకి అస్వస్థత

- నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్న రాహుల్
- వైద్యుల సూచన మేరకు ప్రచారాన్ని రద్దు చేసుకున్నారన్న ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్
- రేపు ఎన్నికల ర్యాలీలో పాల్గొంటారని వెల్లడి



## కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాల్సిందే

- సీఎం రేవంత్‌కు ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ
- బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఇంకెంత కాలయాపన చేస్తారని ప్రశ్న
- రిజర్వేషన్లను పెంచుతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చిందన్న కవిత
- రాష్ట్ర ప్రభుత్వం వైఖరితో బీసీలకు అన్యాయం జరుగుతోందన్న ఎమ్మెల్సీ

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఇంకెంత కాలం తాత్సారం చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే కులగణన పూర్తి చేసి రిజర్వేషన్లు పెంచుతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి ఏడాది - మిగతా3లో

## తెలంగాణ రైజింగ్
# పెట్టుబడుల వర్షం



- రాష్ట్రం ఏర్పడ్డాక ఇంత భారీగా పెట్టుబడులు రావడం ఇదే తొలిసారి కావడం విశేషం.
- 10 సంస్థలతో ఒప్పందాలు చేసుకోగా, గత ఏడాదితో పోలిస్తే మూడింతలు మించిన పెట్టుబడులు
- తెలంగాణకు పెట్టుబడుల ప్రవాహం
- ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సు వేదికగా రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం
- రూ.45,500 కోట్ల పెట్టుబడులకు సన్ పెట్రో కెమికల్స్ ఎంవోయూ
- ముగిసిన సీఎం రేవంత్ రెడ్డి నాలుగు రోజుల దావోస్ పర్యటన

హైదరాబాద్

దావోస్‌లో తెలంగాణ సత్తా చాటారు సీఎం రేవంత్ రెడ్డి. రాష్ట్రం ఏర్పడ్డాక ఇంత భారీగా పెట్టుబడులు రావడం ఇదే తొలిసారి కావడం విశేషం. రైజింగ్ తెలంగాణ బృందంతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దావోస్ వెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. ఈ పర్యటనలో 10 సంస్థలతో ఒప్పందాలు చేసుకోగా, గత ఏడాదితో పోలిస్తే మూడింతలు మించిన పెట్టుబడులు రావడం ఆనందంగా ఉందని కాంగ్రెస్ నాయకులు తెలుపుతున్నారు. అది కూడ ఇప్పటివరకు రూ. 1.32 లక్షల కోట్ల పెట్టుబడులు వెల్లువలా రాగా, కొత్త ఒప్పందాలతో 46 వేల మందికి ఉద్యోగ - మిగతా3లో



## కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు

- నేడు.. మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడి
- మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల భక్తుల పుణ్యస్నాలు
- కుంభమేళాకు 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా

## మంచి చేయాలని చూస్తుంటే అడ్డుకుంటున్నారు

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డుతగులుతున్నారు
- దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారు
- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మంత్రులుగా తమ జోక్యం ఉండదు
- న్యాయంగా అర్హులైన వారందరికీ మంజూరు చేస్తారు

యాదాద్రి

తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని చూస్తుంటే బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డుతగులుతున్నారని మంత్రి ఘాటుగా స్పందించారు. దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారని తుమ్మల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదు కునేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు - మిగతా3లో





## రాజీ లేని నేతాజీ

- అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలి
- దేశాన్ని బలహీనపరిచేందుకు, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి
- సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా కూడా పిలుస్తారు
- భారతదేశ స్వాతంత్ర్యానికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపుకుంటారు.
- అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి

## ఆ ముగ్గురిలో ఎవరు?


- క్లైమాక్స్‌కి బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక
- షార్ట్‌లిస్ట్‌లో ఈటల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు పేర్లు ఉన్నట్లు సమాచారం.
- హైకమాండ్ మహిళా కోటాలో డీకే అరుణ పేరు పరిశీలిస్తున్నట్లు కూడా చెబుతున్నారు
- రెడ్డి సామాజికవర్గ సమీకరణాలు డీకే అరుణకు ప్లస్ పాయింట్స్‌గా చెబుతున్నారు



హైదరాబాద్

తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక క్లైమాక్స్‌కి చేరుకుంది. ఈ నెలాఖరుకే రాష్ట్ర బీజేపీకి కొత్త రథసారథి వస్తారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడంతో.. కౌన్ బనేగా తెలంగాణ బీజేపీ చీఫ్ అంటూ కాషాయ పార్టీలో చర్చనీయాంశంగా మారింది.. అయితే.. ఇదే కొశ్చన్‌పై గతకొన్ని రోజులుగా పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌హాట్ డిబేట్స్ నడుస్తున్నాయ్. అయితే టీబీజేపీ అధ్యక్షుడి ఎన్నిక ఆల్ మోస్ట్ క్లైమాక్స్‌కి చేరుకుంది. షార్ట్‌లిస్ట్ సైతం సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో ముగ్గురు నేతలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. షార్ట్‌లిస్ట్‌లో ఈటల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు పేర్లు ఉన్నట్లు సమాచారం..ఈ సారి తనకు ఛాన్స్ ఇవ్వాలంటూ బీజేపీ పెద్దల్ని కలిశారు రామచంద్రరావు.. పార్టీలో మొదట్నుంచి ఉండడం, ఆర్ఎస్ఎస్ మద్దతుతో.. అధ్యక్ష పదవి కోసం రామచంద్రరావు ప్రయత్నాలు చేస్తున్నారు. సునీల్ బన్సల్, బీఎల్ సంతోష్ సహా ముఖ్యనేతలతో.. ఇప్పటికే అధ్యక్ష పదవి ఆశిస్తున్న నాయకులు సమావేశమయ్యారు.. అయితే.. హైకమాండ్ మహిళా కోటాలో డీకే అరుణ పేరు పరిశీలిస్తున్నట్లు కూడా చెబుతున్నారు. రెడ్డి సామాజికవర్గ సమీకరణాలు డీకే అరుణకు - మిగతా3లో

# రెండు రాష్ట్రాల మధ్య మళ్లీ జగడం



**ఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల పంపిణీపై వివాదాలు తలెత్తుతూనే ఉన్నాయి. ప్రధానంగా కృష్ణా నది జలాల వాటాపై ఇబ్బందులు ఎక్కువగానే ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం పెద్దన్న పాత్రను పోషిస్తోంది. అయితే జల జగడంపై మరోసారి సుప్రీంకోర్టు తలుపును ఏపీ ప్రభుత్వం తట్టింది. కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 13న విచారణ జరగనుంది. కృష్ణా ట్రైబ్యునల్ నీటి పంపకాల వ్యవహారంపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేసింది. ట్రైబ్యునల్ ముందు దాఖలైన రెండు రిఫరెన్స్‌ల విచారణ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఏపీ ప్రభుత్వం ఆశ్రయించింది. 2023 అక్టోబర్ 23వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.

విభజన చట్టం ప్రకారం నీటి వాటాల పంపకంపై రెండు రిఫరెన్స్‌లను ట్రైబ్యునల్‌లో రెండు తెలుగు రాష్ట్రాలు దాఖలు చేశాయి. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాలు చేస్తూ... ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు వెలువరించింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత తలెత్తిన కృష్ణా నదీ నీటి పంపకాలపై ట్రైబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. కృష్ణానది తమ భూభాగంలోనే ఎక్కువ ప్రవహిస్తుంది కాబట్టి... రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తమకు 70 శాతం నీటి వాటా ఉండాలని... లేనిపక్షంలో రెండు రాష్ట్రాలకు 50 శాతం చొప్పున నీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ వ్యవహారంపై ట్రైబ్యునల్ తేల్చక ముందే... 2023 అక్టోబర్ 10న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ మధ్యనే నీటి పంపకాలను తేల్చాలని, దానిపైనే విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ... సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ ముందు ఉన్న రెండు రిఫరెన్స్‌లలో... 2023లో కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ రిఫరెన్స్ పైనే ముందుగా విచారణ చేపడుతామని ఈనెల 16న కృష్ణా ట్రైబ్యునల్ తేల్చి చెప్పింది. ట్రైబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం ప్రస్తావించింది. ఫిబ్రవరి 19న ట్రైబ్యునల్ రెండు రిఫరెన్స్‌లనే విచారణకు తీసుకుంటామని చెప్పిన విషయాన్నిసుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. తమ పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని ఏపీ న్యాయవాదులు కోరారు. ఏపీ ప్రభుత్వం ప్రస్తావనను పరిగణనలోకి జస్టిస్ సూర్యకాంత్ , జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం తీసుకుంది. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2గంటలకు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది

# రాజీ లేని నేతాజీ



**న్యూఢిల్లీ :** తాజీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్ నిర్వహిస్తున్నారు. సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆయనకు నివాళులర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశాన్ని బలహీనపరిచేందుకు, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా కూడా పిలుస్తారు. భారతదేశ స్వాతంత్ర్యానికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపు కుంటారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా, దేశం మొత్తం ఆయనను గౌరవప్రదంగా స్మరించుకుంటుంది. నేతాజీకి గౌరవపూర్వకంగా నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. నేతాజీని స్మరించుకుంటూ ప్రధాన మంత్రి, "ఆయన ఎప్పుడూ సుఖవంతమైన జీవితంలో చిక్కుకోలేదు. అదేవిధంగా, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి. ప్రపంచ స్థాయిలో మనల్ని మనం అత్యుత్తమంగా తీర్చిదిద్దు కోవాలి. దేశప్రజలు శ్రేష్ఠతను ఎన్నుకోవాలి. పాండిత్యంపై దృష్టి పెట్టాలి. దేశంలోని స్వరాజ్య సాధన కోసం బోస్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారని, ఇందుకోసం వివిధ వర్గాల ప్రజలు ఆయనతో ఐక్యమయ్యారని చెప్పారు. ఇప్పుడు మనం అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ఐక్యంగా ఉండాలని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశ ఐక్యత కోసం ప్రజలు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని నరేంద్ర మోదీ అన్నారు. దేశాన్ని నిర్వీర్యం చేసి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలనుకునే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన నేల అండమాన్. ఇక్కడే తొలిసారి నేతాజీ త్రివర్ణ పతాకం ఎగరేశారని తెలిపారు ప్రధాని మోదీ. ఇవాళ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా..పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అండమాన్ దీవులకు బోస్ పేరు పెట్టడం, ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆయన జయంతిని 'పరాక్రమ్ దివస్'గా జరుపుకోవడం తదితర కార్యక్రమాలను ఆయన ప్రభుత్వ హయాంలో ప్రధాని ప్రస్తావించారు. భారతదేశ వారసత్వం గురించి బోస్ గర్వపడుతున్నారని ఆయన అన్నారు.నేతాజీ జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ పాఠశాలలకు చెంది విద్యార్థులతో ప్రధాని మోదీ ముచ్చటించారు. నేతాజీ గొప్పతనం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఓల్డ్ పార్లమెంట్ హౌస్ సెంట్రల్ హాల్‌లో వివిధ పాఠశాల విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమై దేశ భవిష్యత్తు గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రధాని మోదీ విద్యార్థులతో సమావేశమైన 3.27 నిమిషాల వీడియోను కూడా పంచుకున్నారు.ఈ సందర్భంగా, 2047 నాటికి మీ లక్ష్యం ఏమిటని ప్రధాని మోదీ విద్యార్థులను అడిగారు. దానిపై పిల్లలు దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని చెప్పారు. 2047 నాటికి మా తరం పూర్తిగా సిద్ధమవుతుందని పిల్లలు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తవుతా యన్నారు. అక్కడికి వచ్చిన విద్యార్థినులతో సంభాషిస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ ఉదయం వారు ఇంటి నుంచి ఎన్ని గంటలకు బయలుదేరి ఇక్కడికి వచ్చారని అడిగారు. లంచ్ బాక్స్ తీసుకురాలేదా అని, కార్యక్రమం తర్వాత భోజనం ఎలాగా అంటూ ప్రధాని మోదీ నవ్వుతూ పలకరించారు.ఈ రోజు ఎందుకు ప్రత్యేకమైన రోజు అని బాలికలను ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఆయన ఎక్కడ జన్మించారని ప్రధాని ఆరా తీశారు. నేతాజీ ఒడిశాలోని కటక్‌లో పుట్టారని విద్యార్థినులు తెలిపారు. ఒడిశాలోని కటక్‌లో ఓ పెద్ద ఫంక్షన్ జరుగుతోందని మోదీ స్వయంగా చెప్పారు. "తుమ్ ముఝే ఖూన్ దో, మైన్ తుమ్హే ఆజాదీ దూంగా!" "నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను" అనే బోస్ నినాదం గురించి ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్యోదయ యోజన గురించి విద్యార్థులకు వివరించారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని 2021లో ప్రతి సంవత్సరం జనవరి 23న శౌర్య దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రకటించింది.

## భాగమతి నుంచి బాలాసోర్ వరకు..

# దేశాన్ని కుదిపేసిన రైలు ప్రమాదాలు ఇవే!



గత కొంతకాలంగా రైలు ప్రమాదాలు ప్రయాణికులను కలవరానికి గురి చేస్తున్నాయి. గత కొద్దిరోజులుగా రైళ్లు పట్టాలు తప్పడం.. మంటలు చెలరేగడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే, బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నుంచి మహారాష్ట్రలోని ముంబయికి వెళ్తున్న పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు జల్గావ్ సమీపంలో ప్రమాదానికి గురైంది. రైలు పచోరా పర్ధాడే స్టేషన్ సమయంలో మంటలు చెలరేగాయని ప్రచారం జరిగింది.

ఆ తర్వాత పలువురు ప్రయాణికులు రైలు నుంచి దూకేశారు. ఓ వైపు రైలు వెళ్తున్న సమయంలోనే కొందరు ప్రయాణికులు దూకడంతో పక్క ట్రాక్‌పై నుంచి వెళ్తున్న కర్నాటక ఎక్స్‌ప్రెస్ వెళ్లడంతో ఢీకొనడంతో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో దాదాపు 13 మంది వరకు దుర్మరణం పాలవగా.. పలువురు గాయపడ్డారు. గతంలోనూ పలు ఘోర రైలు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. గత కొన్ని సంవత్సరాల్లో జరిగిన రైలు ప్రమాదాలను ఒకసారి పరిశీలిద్దాం..!

6 జూన్ 1981 రోజున బిహార్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. రైలు వంతెన దాటుతుండగా భాగమతి నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 750 మంది దుర్మరణం చెందారు.

20 ఆగస్టు 1995 రోజున ఫిరోజాబాద్ సమీపంలో కాళింది ఎక్స్‌ప్రెస్‌ను పురుషోత్తం ఎక్స్‌ప్రెస్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో 305 మంది ప్రయాణికులు చనిపోయారు.

26 నవంబర్ 1998 రోజున జమ్మతావి ఎక్స్‌ప్రెస్ రైలు పంజాబ్‌లోని ఖన్నా వద్ద పట్టాలు తప్పి ఫ్రాంటియర్ గోల్డెన్ టెంపుల్ మెయిల్ మూడు కోచ్‌లను ఢీకొట్టింది. ఈ ఘటనలో 212 మంది మృతి చెందారు.

2 ఆగస్టు 1999 రోజున కతిహార్ డివిజన్‌లోని గైసల్ రైల్వే స్టేషన్‌లో బ్రహ్మపుత్ర మెయిల్.. స్టేషనరీ అవధ్ అస్సాం ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 285 మంది మృతి చెందగా, 300 మంది గాయపడ్డారు.

20 నవంబర్ 2016 రోజున ఇండోర్ రాజేంద్ర నగర్ ఎక్స్‌ప్రెస్ 14 కోచ్‌లు పుఖ్రాయన్ వద్ద పట్టాలు తప్పింది. ఈ ఘోర ప్రమాదంలో 152 మంది ప్రాణాలు కోల్పోయారు. 260 మంది గాయపడ్డారు.

9 నవంబర్ 2002న రఫీగంజ్ వద్ద ధావే నదిపై వంతెనపై హౌరా రాజధాని ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 140 మంది చనిపోయారు.

23 డిసెంబర్ 1964 రోజున తుఫాను కారణంగా రామేశ్వరం వద్ద పంబన్ ధనుష్కోడి ప్యాసింజర్ రైలు కొట్టుకుపోవడంతో 126 మంది ప్రయాణికులు మరణించారు.

28 మే 2010న ముంబయికి వెళ్తున్న రైలు ఝర్‌గ్రామ్ సమీపంలో పట్టాలు తప్పింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న గూడ్స్ రైలు ఢీకొట్టడంతో 148 మంది చనిపోయారు.

13 జనవరి 2022 రోజున పశ్చిమ బెంగాల్లోని జాల్పాయ్‌గురిలోని దోమోహని వద్ద రైలు ప్రమాదం చోటు చేసుకుంది. గౌహతి–బికనీర్ రైలు ఐదు నుంచి ఆరుకోచ్‌లు పట్టాలు తప్పడంతో తొమ్మిది మంది చనిపోయారు.

2 జూన్ 2023 రోజున ఒడిశాలోని బాలాసోర్ వద్ద ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. బెంగళూరు–హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, షాలిమార్–చెన్నై సెంట్రల్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైళ్లు ప్రమాదం బారినపడ్డాయి. ఈ ఘటనలో 233 మంది మృతి చెందగా.. 900 మందికిపైగా గాయపడ్డారు. స్వాతంత్ర్యం జరిగిన అత్యంత ఘోర రైలు ప్రమాదాల్లో ఒకటి.

29 అక్టోబర్ 2023 రోజున ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. కొత్తవలస స్టేషన్ సమీపంలో రెండు ప్యాసింజర్ రైళ్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో 14 మంది మృతి చెందగా, 50 మంది గాయపడ్డారు.

17 జూన్ 2024 రోజున జూన్ 17న, పశ్చిమ బెంగాల్లోని డార్జిలింగ్ జిల్లాలోని రంగపాణి రైల్వే స్టేషన్ సమీపంలో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది మృతి చెందారు. సిగ్నల్ వ్యవస్థలో లోపం ఇతర కారణాలతో ప్రమాదం జరిగినట్లు విచారణలో తేలింది.

## రాహుల్ గాంధీకి అస్వస్థత




కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య కారణాలతో ఆయన నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్ లో రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. రేపు షెడ్యూల్ ప్రకారం మాదిపూర్ లో ఎన్నికల ర్యాలీ జరుగుతుందని చెప్పారు. భారీ బహిరంగసభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని... ఒంటరిగానే పోటీ చేస్తున్నామని చెప్పారు. రిపబ్లిక్ డే తర్వాత రాహుల్, ప్రియాంక సహా ఇతర నేతలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తారని తెలిపారు.

## ముంబై పాఠశాలకు బాంబు బెదిరింపులు



దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ఓ పాఠశాలకు బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. నగరంలోని జోగేశ్వరి – ఓషివారా ప్రాంతంలో గల పాఠశాల ఆవరణలో బాంబు పెట్టామంటూ ఇవాళ బెదిరింపు మెయిల్ వచ్చింది. బెదిరింపు మెయిల్‌తో వెంటనే అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ బృందంతో పాఠశాలకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ సోదాల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. బెదిరింపు మెయిల్‌ను పంపిన వ్యక్తి అందులో అఫ్జల్ గ్యాంగ్ పేరును ప్రస్తావించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు



ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతోన్న కుంభమేళాలో ఇప్పటి వరకు 10 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు దేశవిదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ప్రకటనను విడుదల చేసింది. గురువారం రోజున మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపింది. మకర సంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని, 1.7 కోట్ల మంది పౌష్ పౌర్ణిమ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపింది. పండుగల వేళల్లో భక్తులు భారీగా తరలి వస్తుండటంతో పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశంలో భక్తుల సంఖ్యపై ప్రభుత్వం పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమల్లో ఉండవని వెల్లడించింది. కుంభమేళాకు ఈసారి 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటి వరకు 10 కోట్లకు పైగా భక్తులు వచ్చారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది.

## ఐఫోన్ పర్ఫార్మెన్స్‌లో సమస్యలు.. యాపిల్ సంస్థకు కేంద్రం నోటీసులు



**న్యూఢిల్లీ:** యాపిల్ సంస్థకు ఇవాళ కేంద్రం నోటీసులు ఇచ్చింది. వినియోగదారుల రక్షణకు చెందిన సీసీపీఏ ఆ నోటీసుల్ని రిలీజ్ చేసినట్లు కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఐఓఎస్ 18ం సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వల్ల.. ఐఫోన్లలో సమస్యలు వస్తున్నాయని, దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతూ కేంద్ర అథారిటీ యాపిల్ సంస్థకు నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత.. సీసీపీఏ ద్వారా యాపిల్ సంస్థకు తమ శాఖ నోటీసులు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. తన సోషల్ మీడియా పోస్టులో మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వల్ల ఉత్పన్నం అవుతున్న టెక్నికల్ సమస్యల గురించి యాపిల్ సంస్థ వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఐఫోన్ల పర్ఫార్మెన్స్‌పై నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదులు అందినట్లు మంత్రి చెప్పారు. తాజా నోటీసులతో భారత్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న మేటి టెక్నాలజీ సంస్థలపై ప్రభుత్వం నిఘా పెట్టినట్లు అంచనా వేస్తున్నారు.

# తెలంగాణ రైజింగ్....
# పెట్టుబడుల వర్షం

-మొదటిపేజీ తరువాయి

అవకాశాలు దక్కనున్నాయి.పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దావోస్ లో పర్యటిస్తున్నారు. అయితే ఇక్కడ పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో ఇప్పటికే రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అప్పటితో పోలిస్తే ఈసారి మూడింతలకు మించిన పెట్టుబడులు రావటం విశేషం. దావోస్ వేదికపై ఈసారి తెలంగాణ రాష్ట్రం అందరి దృష్టిని ఆకర్షించింది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారధ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్ లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయిహైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది. దీంతో పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్ గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన వాతావరణమున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటి చెప్పినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది.దేశ విదేశాలకు చెందిన పేరొందిన పది ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్ లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో దాదాపు 46 వేల మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

**ఒప్పందాలు ఇవే..**

యూనిలీవర్ సంస్థ కామారెడ్డిలో పామాయిల్ కేంద్రం ఏర్పాటు స్కైర్ రూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ రాకెట్ తయారీ సంస్థ 500 కోట్లు పెట్టుబడి ? 11 వేల కోట్ల పెట్టుబడుల తో మెగా సంస్థ 2160 మెగా వాట్లతో పంపు స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి కేంద్రం ద్వారా 1250 ఉద్యోగాలు ? 3000 కోట్లతో బ్యాటరీ ఎనర్జీ కేంద్రం 4000 ఉద్యోగాలు ? 1000 కోట్లతో పర్యావరణ రంగం లో పెట్టుబడి ? కంట్రోల్ ఎస్ సంస్థ ంఎ ఆధారిత డాట క్లస్టర్ హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు ? ఎస్ సంస్థ పదివేల కోట్ల పెట్టుబడి 3600 మందికి ఉపాధి ? ఊఅఒ కొత్త టెక్ క్యాంపస్ ? హైదరాబాద్లో విప్రో విస్తరణ ? గోపనపల్లి క్యాంపస్ లో కొత్త ఐటీ సెంటర్ ? 5000 మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు ? రూ.800 కోట్లతో అన్మాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన జేఎస్ డబ్ల్యూ ? రూ.45500 కోట్లతో రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ, సోలార్ పవర్ ప్రాజెక్టులు మూడు చోట్ల నెలకొల్పనున్న సన్ పెట్రో కెమికల్స్ పెట్టుబడులకు



ఒప్పందం.. 7000 ఉద్యోగాలు ? గోపనపల్లి లో విప్రో కొత్త క్యాంపస్ , ప్రత్యక్షంగా పరోక్షంగా 5000 మందికి ఉద్యోగ అవకాశాలు ? పోచారంలో ఇన్ఫోసిస్ సేవలు విస్తరణ ? 17వేల మందికి ఉపాధి అవకాశాలు ? మొదటి దశగా 750 కోట్లు పెట్టుబడి

అమెజాన్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో 60 వేల కోట్ల పెట్టుబడులు

**హైదరాబాద్లో కొత్తగా 17 వేల ఐటీ ఉద్యోగాలు**

ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ హైదరాబాద్లో తమ క్యాంపస్ను విస్తరించనుంది. పోచారంలో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్లో అదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందుకు అనుగుణంగా అక్కడున్న సదుపాయాలు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ఇన్ఫోసిస్ సీఎఫ్ఓ జయేష్ సంగ్రాజ్తో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్బాబు సమావేశమయ్యారు. అనంతరం ప్రకటన విడుదల చేశారు.ఈ ఒప్పందంలో భాగంగా ఫస్ట్ ఫేజ్లో ఇన్ఫోసిస్ సంస్థ రూ.750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం చేపడుతుంది. వచ్చే రెండు, మూడేళ్లలో ఈ నిర్మాణం పూర్తవుతుంది. ఈ కొత్త సెంటర్ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఐటీ పర్యావరణ వ్యవస్థకు గణనీయంగా దోహదపడుతుంది. దేశంలో ప్రముఖ ఐటీ గమ్యస్థానంగా తెలంగాణ ప్రతిష్టను మరింత పెంచుతుంది. ఇప్పటికే ఇన్ఫోసిస్ హైదరాబాద్లో దాదాపు 35,000 మంది ఉద్యోగులున్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం కొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని, ఇప్పుడున్న ఐటీ సమూహాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉమ్మడి దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని జయేష్ సంగ్రాజ్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేసే లక్ష్యంతో అన్ని రంగాల్లో ప్రముఖ సంస్థలు, పారిశ్రామిక దిగ్గజాలకు ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని మంత్రి శ్రీధర్బాబు స్పష్టం చేశారుఅటు, తెలంగాణలో భారీ పెట్టుబడికి దిగ్గజ సంస్థ అమెజాన్ ముందుకొచ్చింది. దావోస్లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకేల్తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రూ.60 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఒప్పందం రాష్ట్ర ప్రభుత్వంతో జరగ్గా.. రాష్ట్రంలో డేటా సెంటర్లను సంస్థ విస్తరించనుంది. వీటికి అవసరమైన భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపిందిదావోస్లో పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో ఇప్పటికే రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించింది. గతేడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అప్పటితో పోలిస్తే ఈసారి మూడింతలకు మించిన పెట్టుబడులు రావటం విశేషం. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది. దీంతో పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన వాతావరణమున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన 10 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో దాదాపు 46 వేల మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

దావోస్ లో తెలంగాణకు భారీగ పెట్టుబడులు

దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఒకే రోజు భారీ పెట్టుబడులను సమీకరించింది. ముఖ్యంగా 3 కంపెనీల ద్వారా రాష్ట్రానికి రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా రాష్ట్ర యువతకు దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ 'సన్ పెట్రో కెమికల్స్' రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ, జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది. ఈ జిల్లాల్లో..నాగర్కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3,400 మెగావాట్లు. వీటికి 5,440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను
# అమలు చేయాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

గడిచినా ఇంకా అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ మేరకు గురువారం నాడు ఎమ్మెల్సీ కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి 2024-25 బడ్జెట్లో అరకొర కేటాయింపులు చేసి తొలి ఏడాదే కామారెడ్డి డిక్లరేషన్ను సీఎం రేవంత్ రెడ్డి ఉల్లంఘించారని విమర్శించారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల బీసీ వర్గాల్లో ఏ మాత్రం విశ్వాసం లేదని, ఈ వైఖరితో రాష్ట్రంలో బీసీలంతా తీరని అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు.

**డెడికేటెడ్ కమిషన్ పేరిట కాలయాపన..**

"కామారెడ్డి డిక్లరేషన్లో ప్రధాన హామీ అయిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం. "కుల గణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపే బీసీలకు రిజర్వేషన్ల పెంపు" అని కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో స్పష్టంగా పేర్కొని ఉంది. 6 నెలలు గడిచాయి%ఔ% ఏడాది గడిచింది.. అయినా కూడా రిజర్వేషన్ల పెంపునకు అతీగతీ లేదు. అశాస్త్రీయంగా బీసీ గణన నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ పేరిట కాలయాపన చేయడమే మీ ఆలోచనగా కనిపిస్తోంది." అని తెలిపారు.

**బీసీలంటే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు చులకన..?**

కులగణన పూర్తయ్యి కూడా చాలా కాలం అవుతుందని, కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం ఆ వివరాలను బహిర్గతం చేయలేదని ఎండగట్టారు. ఆ వివరాలను తక్షణమే బహిర్గతం చేయాల్సిన



అవసరం ఉందని, డెడికేటెడ్ కమిషన్ నివేదిక సిద్ధమైనట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. " బీసీల అంశాల పట్ల మీ ప్రభుత్వం ఎందుకు అంత నిర్లక్ష్యం వహిస్తోంది ? బీసీలంటే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు చులకన ? 6 నెలల్లోపే అమలు చేస్తామన్న హామీ 12 నెలలు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదు ? హామీని అమలు చేయడానికి ఇంకెంత కాలం పడుతుంది..?" అని ప్రశ్నల వర్షం కురిపించారు.

**ప్రజా పాలన కాకుండా ప్రత్యేకాధికారుల పాలన..**


రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది పూర్తయ్యిందని, మండల, జిల్లా పరిషత్ల పదవీకాలం కూడా ముగిసిందని, ప్రస్తుతం గ్రామాల్లో ప్రజా పాలన కాకుండా ప్రత్యేకాధికారుల పాలన సాగుతోందని వివరించారు. కానీ మీ ప్రభుత్వానికి త్వరగా రిజర్వేషన్లను పెంచి ఎన్నికలను నిర్వహించాలన్న సోయిలేనట్లు అర్థమవుతోందని అనుమానం వ్యక్తం చేశారు.

**రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాల్సిందే..**

బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాల్సిందేనని తేల్చిచెప్పారు. కుంటిసాకులు చెప్పి ఇచ్చిన మాట కంటే తక్కువ రిజర్వేషన్లు కల్పిస్తే మాత్రం తెలంగాణ సమాజం మిమ్మల్ని సహించబోదని, బీసీల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మీ మెడలు వంచి హామీని అమలు చేయించుకుంటామని హెచ్చరించారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లను తక్షణమే 42 శాతానికి పెంచడానికి చర్యలను ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తి చేశారు.

## మంచి చేయాలని చూస్తుంటే అడ్డుకుంటున్నారు

-మొదటిపేజీ తరువాయి



రుణమాఫీ చేసినట్లు చెప్పుకొచ్చారు.

**ఎందుకు చేయలేదు..**

అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ మంత్రి తుమ్మల నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయాలని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని మంత్రి నిలదీశారు. జనవరి 26 నుంచి అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మల మరోసారి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును తాకట్టుపెట్టి కొంతమంది రైతులకు రైతు బంధు వేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం మాఫియా ఉందని, అందుకే ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తారని మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.

**మంత్రుల జోక్యం ఉండదు..**

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మంత్రులుగా తమ జోక్యం ఉండదని, న్యాయంగా అర్హులైన వారందరికీ మంజూరు చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అధికారులు ప్రజాపాలన సభల్లో ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తిస్తారని మంత్రి తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ 15వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరిగేలా సాఫ్వేర్ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ.2 లక్షలకు పైగా ఇంకా రుణమాఫీ కాని రైతులకు మార్చి నెలలో షెడ్యూల్ పెట్టి రుణమాఫీ చేస్తామని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని, ముందు సమస్యలను అధికారులు, తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యలు పరిష్కరించడం తన బాధ్యతంటూ మంత్రి పొన్నం చెప్పారు.

## ఆ ముగ్గురిలో ఎవరు?

-మొదటిపేజీ తరువాయి

ప్లస్ పాయింట్స్ గా చెబుతున్నారు.. అయితే.. ముగ్గురిలో రేసులో ఈటల రాజేందర్ ముందున్నట్లు చెబుతున్నారు. తెలంగాణలో బీసీ నినాదం వినిపించేందుకు ఈటల ఆప్షన్ అని.. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఈటలకు ప్లస్ పాయింట్ అవుతుందని చెబుతున్నారు. అయితే.. షార్ట్ లిస్ట్ లో ఉన్న పేర్లను పరిశీలించిన తర్వాత త్వరలోనే కొత్త అధ్యక్షుడిని మోదీ, అమిత్ షా ఫైనల్ చేయనున్నట్లు చెబుతున్నారు.ప్రస్తుతం తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్న కిషన్రెడ్డి ప్లేస్లో గతకొన్ని రోజులుగా చాలా పేర్లే వినిపించాయి. ఈటలతో పాటు ధర్మపురి అర్వింద్, రఘునందన్రావు పేర్లు తెరపైకి వచ్చాయి. కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఉంటారనే ప్రచారం కూడా జరిగింది. ఐతే అన్నీ తోసిపుచ్చుతూ.. ఇప్పుడు 3 పేర్లను షార్ట్లిస్ట్ చేసినట్టు తెలుస్తోంది. ఈటల, డీకే అరుణ, రామచంద్రరావు.. ఈ ముగ్గురిలో ఒకరు అధ్యక్ష బాధ్యతలు చేపట్టే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి..తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్ష పదవిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా ప్రతినిధులతో చిట్చాట్ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉండాలన్న నిబంధనేది లేదని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి చెప్పారు. బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ను రాష్ట్ర నేతల ఏకాభిప్రాయంతో సెలెక్ట్ చేస్తారని, వారం రోజుల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నిక ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో తర్వాత ప్రెసిడెంట్ ఎవరో తెలిసిపోయిందని, బీఆర్ఎస్ అనేది ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అని, బీజేపీలో వచ్చే అధ్యక్షుడు ఎవరో ఎవరూ చెప్పలేరని కిషన్ రెడ్డి అన్నారు. కొత్త సభ్యత్వాలు,పోలింగ్ బూత్ కమిటీలు,మండల కమిటీలు పూర్తయ్యాయని జిల్లా కమిటీల ఎన్నిక ప్రక్రియ నడుస్తోందని తెలిపారు. 600 మండల కమిటీలు పూర్తి చేస్తే..అందులో 50 శాతంపైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలు ఇచ్చామని తెలిపారు.పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని అన్నారు. తెలంగాణలో ఎవరితో పొత్తు ఉండదని, బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎక్కడా చెప్పలేదని, రాష్ట్ర ఆదాయ వనరులను చూసుకుని ఎన్నికల హామీలు ఇ?వవాలని ఆయన అన్నారు.

## భార్యను చంపి... కుక్కర్లో ఉడికించి... పాడి చేసి...
## అనుమానమే... పెనుభూతమై

**హైదరాబాద్ :** తెలంగాణలో దారుణం చోటుచేసుకుంది. భార్యను చంపి మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా చేసి కుక్కర్ లో ఉడికించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ లో ఈ దారుణం జరిగింది. ఈ నెల 18న తన భార్య వెంకట మాధవి కనిపించడం లేదని భర్త గురుమూర్తి...భార్య తల్లిదండ్రులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో పోలీసులకు షాకింగ్ విషయాలు తెలిశాయి. భార్యాభర్తలు గురుమూర్తి, వెంకట మాధవి మధ్య గత కొన్ని రోజులుగా మనస్పర్థలు ఉన్నాయని, తరచూ గొడవపడుతుండేవారని పోలీసులకు తెలిపింది. భార్యను చంపిన గురుమూర్తి.. ఆ తర్వాత తనకేం తెలియనట్టు వ్యవహరించాడు. ఎవరికీ అనుమానం రాకుండా అమాయక చక్రవర్తిలా నటించాడు. అయితే రోజులు గడిచినా మాధవి నుంచి ఎలాంటి ఫోన్కాల్ రాకపోవడంతో కన్నవాళ్లకు అనుమానం వచ్చింది. తమ బిడ్డ కనిపించడం లేదంటూ ఈనెల 13న మీర్పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారుదీంతో భర్త గురుమూర్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో గురుమూర్తి అసలు విషయం చెప్పాడు.తన భార్యను తానే హత్య చేశానని గురుమూర్తి ఒప్పుకున్నాడు. భార్య మృతదేహాన్ని ముక్క ముక్కలుగా చేసి కుక్కర్ ఉడికించానని చెప్పాడు. అనంతరం ఆ ముక్కలను జిల్లెలగూడ చెరువులో పడేసినట్టు చెప్పాడు. గురుమూర్తి చెప్పిన విషయాలపై పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. మృతదేహం ఆనవాళ్ల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. గురుమూర్తి గతంలో ఆర్మీలో పనిచేసి రిటైరైనట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం కంచన్బాగ్లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. తూప్రాన్పేట్లోని దండుపల్లిలో గురుమూర్తి కుటుంబంతో నివశిస్తు?న్నాడు. వెంకట మాధవి మిస్సింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.ప్రకాశం జిల్లా జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి వృత్తి రీత్యా డీఆర్డీవో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తూ.. జిల్లెల్లగూడలోని న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలో భార్య వెంకట మాధవి(35)తో కలిసి జీవిస్తున్నాడు. వీరి సంసారంలో అనుమానం తలెత్తింది. దీంతో గురుమూర్తి తన భార్య వెంకట మాధవిని అనుమానించేవాడు. ఈ విషయమై ఇరువురి మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ చెలరేగింది. దీంతో ఆగ్రహానికి లోనైనా గురుమూర్తి భార్యను అత్యంత దారుణంగా హత్య చేశాడు. అనంతరం భార్య మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోశాడు. కమర్షియల్ సిలిండర్ తెచ్చి ముక్కలను ఉడకబెట్టాడు. అనంతరం కొన్ని ముక్కలను ఎండబెట్టి పొడిగా మార్చాడు. భార్యను చంపడానికి ముందు ట్రయల్ కోసం ఓ కుక్కను చంపి ముక్కలుగా నరికి ఉడకబెట్టాడు. ఇదే విషయాన్ని విచారణలో అంగీకరించాడన్నారు పోలీసులు.గురుమూర్తి శాడిజం కన్నబిడ్డలతో పాటు బంధువుల్ని నివ్వెరపోయేలా చేసింది. కేవలం అనుమానంతోనే భార్యను కడతేర్చాడా? ఇంకేవైనా కారణాలు ఉన్నాయా? మర్డర్ ఎపిసోడ్లో గురుమూర్తికి ఎవరైనా సహకరించారా అన్న కోణంలో పోలీసులు ఆరాతీస్తున్నారుమృతదేహం పొడిని బకెట్లో తీసుకువెళ్లి జిల్లెలగూడ చెరువులో కలిపేశాడు.వెంకట మాధవి మృతదేహానికి సంబంధించి ఆనవాళ్ల కోసం పోలీసులు చెరువులో గాలిస్తున్నారు. బుడిద కావడంతో ఎలాంటి ఆనవాళ్లు దొరకడంలేదని తెలుస్తోంది. ఈ ఘటన నగరంలో తీవ్ర కలకలం రేపుతోంది

## సంపాదకీయం

# మహిళా ప్రగతే దేశసౌభాగ్యం

జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించబడుతుంది. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగిక వేదింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవంను ప్రారంభించడం జరిగింది. సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపు కుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహంల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది. వాటిలో భాగమే జాతీయ బాలికా దినోత్సవం. 2008 నుంచీ దీన్ని ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోంది. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. సమాజంలో మహిళల హోదాను ప్రోత్సహించటానికి జరుపుకుంటారు. బాలికలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొనే వివిధ రకాల సాంఘిక వివక్ష, లైంగిక దోపిడీని నివారించడం అత్యవసరం. సమాజంలో మహిళల ప్రాదాన్యత, భాగస్వామ్యం గురించి అవగాహన పెంచడానికి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, వివిధ రాజకీయ, సామాజిక, స్వచ్ఛంద సంస్థలు బాధ్యులు, సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం వివిధ కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుంది. బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవు తున్నది. ఇటీవల కాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది. చైనా మొదలు అమెరికాతో సహా ఆధునికత వైపు అడుగులు వేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిలపట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడల్సెంట్ స్టడీ పేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా... అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్ బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం... చిన్న వయసులోనే ముద్ర పడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నట్టు తేలింది. చిన్నారులపై లైంగిక వేధింపులు నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడంలేదు. సమాజంలో అమ్మాయిలు, మహిళలకు రక్షణ కరువ వుతున్నది. ఎంతోమంది ఆడ పిల్లలు ఈ లోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవు తున్నారు. ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణ హత్యలు. గర్భస్త శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలు నివారణ కోసం 1994లోనే చట్టం తెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలు లేవు. దేశంలో నానాటికీ అడపిల్లల సంఖ్య తగ్గిపోతూ, కొనసాగితే చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందనేది కాదన లేని వాస్తవం. ఇదే కాక ప్రపంచంలో జరుగుతున్న బాల్య వివాహాల్లో 40% పైగా భారతదేశం లోనే జరుగుతున్నాయని ఇటీవలే యూనిసెఫ్ గణాంకాలను వెల్లడించింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది, ఇప్పటికి అధిక రాష్ట్రాల్లో 40%నికి పైగా పదో తరగతి కంటే ముందే బడి మాని వేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడంలేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28 శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారత దేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం వున్నారు. పంతొమ్మిది ఏళ్లు నిండక ముందే దాంపత్య జీవితంలో అడుగు పెడుతున్నారు. బాలికల సంఖ్య 41 శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ, అందుబాటులో పూర్తి స్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణ మించింది. పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికల సంఖ్య దేశంలో దాదాపు డెబ్బై శాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవర పరుస్తున్నాయి. మహిళా కార్మికశక్తి, వారి ఆదాయం, అక్షరాస్యాత స్థాయి, జననాల విషయం, తదితర అంశాల్లో అధమస్థాయిలో వున్న 20 దేశాల్లో మన దేశం ఒకటి కావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషులకన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతి రంగంలో, చదువులో మొదలుకుని ఆటల దాకా, రాణిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నారు.బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియ చేయడమే కాకుండా, ఆ సమస్యలు పరిష్కరించ బడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతున్నది. ఆడపిల్లలకి తప్పనిసరి అవసరమైన భద్రత, సాంకేతిక విజ్ఞానాన్ని సేవల్ని అందుబాటులో వుంచాలి. బాలికలను విద్యావంతులను చేసి, బాల్య వివాహాలు తగ్గించడంలో, విద్యను అభ్యసించిన బాలికలు అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందడంలో మార్గదర్శకంగా నిలవడం ద్వారా మహిళత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభై శాతంకి పైగా భారత్‌లోనే జరుగుతున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది. సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాట పడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు మరియు జీవిత వాస్తవాలను గురించి తెలుసు కోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం మరియు కట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందడానికి మరియు జీవితంలో అన్ని సవాళ్లను ఎదురుకొని ముందుకు వెళ్ళాలి.

# ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే కరదీపిక

భారత రాజ్యాంగం ద్వారా భారత దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది. 1950 జనవరి 26 న భారత రాజ్యాంగాన్ని అమలు పరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగ అమలు దినమైన. జనవరి 26 రోజును గణతంత్ర దినంగా జరుపు కుంటారు. పొట్టకూటికోసం, వ్యాపారం పేరుతో, మన దేశంలో అడుగు పెట్టిన శ్వేత జాతీయులు, చివరకు మన దేశాన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా చేసుకోగా, సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత మాత స్వేచ్ఛా వాయువులు పీల్చ గలిగింది. స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న దేశంలోని అన్ని మతాలు, తెగలు, నిమ్న దళితులు, గిరిజనులు, వెనుక బడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించు కొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేక దేశాలు రాజ్యాంగాలను రచించాయి. అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదీవాసీలు, దళితులు, అణగారిన, పీడనకు గురైన వర్గాలు... తదితరులు ఎందరో ఉన్నారు. సదరు వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన నిస్సందేహంగా ఒక పెద్ద సవాలే. ఇందుకు భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన (ముసాయిదా) డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, న్యాయ కోవిదులు అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, వివిధ రంగాల నిపుణులు, ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధి విధానాలు, శాసన సభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్ధం చేశారు. రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధి విధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్.అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు




ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాతప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతిరాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్... మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమర యోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోని అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటి. భారత రాజ్యంగ రూపకల్పన సమయంలో 8 షెడ్యూళ్ళు ఉండగా ప్రస్తుతం 12 షెడ్యూళ్ళు ఉన్నాయి. అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన గ్రంథం ఇది. రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించింది. ప్రధానంగా ప్రజలందరికీ స్వేచ్ఛ, పార్ల మెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య వ్యవస్థ, ప్రాథమిక విధులు, ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు, ద్వి సభా విధానం, భాషలు, వెనక బడిన సామాజిక వర్గాల సంబంధిత అంశాలన్నీ చేర్చబడినాయి. 1936 భారత ప్రభుత్వ చట్టం ప్రకరణలు , 16 షెడ్యూళ్ళు, 14 విభాగాలు ఉండగా, దానిని రద్దు పరుస్తూ, 315 నిబంధనలు , 8షెడ్యూళబ్బు భారత రాజ్యాంగ రూపకల్పనా సమయంలో ఉండగా, ప్రస్తుతం 12 ఉన్నాయి. 1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్ ను చేర్చగా , 1985లో 52 వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజీవ్ గాంధీ ప్రధాని కాలంలో 10వ షెడ్యూల్, తర్వాత 1992 సంవత్సరంలో 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా 11 మరియు 12 వ షెడ్యూల్స్ ను చేర్చడం జరిగింది. భారత దేశ గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలు లోనికి వచ్చిన రోజు జరుపుకునే సంప్రదాయాచరణ అమలవుతున్నది. 1935 భారత ప్రభుత్వ చట్టానికి బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని "భారత దేశ గణతంత్ర దినం"అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొంది, 1950 జనవరి 26న దీనిని ప్రజాతంత్ర పాలన పద్దతి ' న అమల్లోకి తేవాలని నిర్ణయించారు. జనవరి 26 ను ,"స్వతంత్ర దినం"గా వ్యవహరించగా, దేశ స్వాతంత్ర్య దినం బ్రిటిషర్లు నిర్ణయించినది కావడం వల్ల, నెహ్రూ తదితర జాతీయోద్యమ అగ్రనేతలు జనవరి 26 ను దేశ గణతంత్ర దినంగా చేశారు. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్థ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్య యుత కృషి జరగాలి. అప్పుడే రాజ్యాంగ లక్ష్యం, న్యాయ పరిరక్షణ సాకారం కాగలుగుతాయి.

# హక్కులకు దూరంగా అనాథలు

పుట్టుకతో ఎవరూ 'అనాథ' కాదు. పరిస్థితులు తలకిందులై అనాథగా మనుగడ సాగించాల్సిన ఆవశ్యత ఏర్పడుతోంది. కళ్లుతెరవకుండానే పసికందులు మురుగుకాల్వల్లో ప్రత్యక్షమవుతున్నారు. చనుబాలు రుచి చూడకుండానే రక్తపు ముద్దగా ముళ్లపొదలో కనిపిస్తున్నారు. కారణాలు ఏవైతేనేం.. పొత్తిళ్లలో ఉండాల్సిన పసికందులు ఎందరో అనాథలుగా మారుతున్నారు. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం, తెలిసీతెలియని వయసులో వేసిన తప్పటడుగులు, అనైతిక బంధాలు ప్రతిబంధకాలుగా మారటంతో కన్నబిడ్డలను వదిలించు కుంటుండడంతో అనాథలుగా జీవనం గడుపుతు న్నారు. 'అమ్మా' అని పరితపించే పిల్లలు బాలకార్మికులు, భిక్షకులుగా, నేరాల రొంపిలోకి దిగి దుర్భరమైన జీవితాలను వెళ్ళదీస్తున్నారు. ఇంకొంతమంది అనాథాశ్రమాలలో తలదాచుకుంటున్నారు. సాధారణంగా వీరి వయసు ఐదు నుంచి పద్దెనిమిదేళ్ల మధ్య ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఇరవై కోట్లకుపైగా అనాథలుంటారని అంచనా. మన దేశంలో దశాబ్దం క్రితమే సుమారు రెండున్నర కోట్ల మంది అనాథలున్నట్లు అధికార గణాంకాలు చెప్పాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతినిత్యం ఆరేడు వేల మంది పిల్లలు వీథుల పాలవుతున్నారు. వీరందరి హక్కులను పరిరక్షించడం ప్రభుత్వాల బాధ్యత. వీరి సంక్షేమం నీటి మీది రాతలా మారింది. కనీస గుర్తింపులేకుండా జీవిస్తున్న అనాథలకు రాజ్యాంగంలో హక్కులు కల్పించాలని, వారి కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం చేయాలని చాలా ఏళ్లుగా డిమాండ్ ఉంది. తల్లిదండ్రులెవరో, కులమేదో, మతమేదో, ప్రాంతమేదో తెలియక, నా అన్నవారు లేకుండా అభాగ్యులుగా బతుకుతున్న వీరిపట్ల మానవత్వంతో వ్యవహరించడం ప్రతి పౌరుడి విధి. అనాథల ఉద్ధరణ కోసం కొన్ని ప్రజాహిత బృందాలు, స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నాయి. అయితే వారి సంక్షేమం కోసం వ్యవస్థీకృత మార్పుల దిశగా చట్టసభలలో మాట్లాడే గొంతుక లేకపోవడం బాధాకరం. కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలోగానీ, కెజి టూ పిజి వరకు ఉచిత విద్య, గురుకులాల్లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. 'పిఎం కేర్ ఫర్ చిల్డ్రన్' పథకం కింది ఆదుకుంటామని కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, ఆచరణకు నోచుకోలేదు. చిన్నారుల పేరుమీద ఫిక్స్‌డ్ డిపాజిట్ తెరవడం, పదేళ్లలోపు చిన్నారుల విద్యకోసం, ఉన్నత విద్య అవసరాల కోసం స్టయిఫండ్ అందివ్వడం, ఆయుష్మాన్ భారత్ లేదా ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని వర్తంపజేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. అనాథలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారి హక్కుల సాధన కోసం అందరినీ ఒక వేదిక మీదకు తీసుకువచ్చే ప్రయత్నం నాలుగేళ్ల క్రితం గాదె ఇన్నయ్య నేతృత్వంలోని 'ఫోర్స్ ఫర్ అర్బన్ రైట్స్ కమ్యూనిటీ ఎంపవర్‌మెంట్ (ఫోర్స్)' అంతర్జాతీయ సదస్సును నిర్వహించింది. ఎనిమిది దేశాల ప్రతినిధిలు, దేశంలోని 18 రాష్ట్రాల ఎన్‌జిఒ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అనాథలకు ప్రాథమిక హక్కులు కల్పిస్తూ పార్లమెంట్‌లో చట్టం చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. అయినప్పటికీ ఆ దిశలో ప్రభుత్వాలు ముందుకు సాగలేదు. అనాథ పిల్లల సంక్షేమం కోసం 'ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీవ్ ్(ఐసీపీఎస్)'ను ఏర్పాటు చేసినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు అరకొరగా ఉండి, వారి అవసరాలను తీర్చడం లేదు. అనాథ బాలలకు పునరావాసం కల్పించడం కోసం రూపొందించిన విధానాలను కాగితాలకు పరిమితం చేయకూడదని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను సుప్రీం కోర్టు రెండేళ్ళ క్రితం ఆదేశించినప్పటికీ నిరాశే ఎదురవుతోంది. అనాథ పిల్లల ఆలనాపాలనా చూసేందుకు వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఆశ్రమాలు, బాలసదనాలు మనుగడలో ఉన్నాయి. లక్షల సంఖ్యలో ఉన్న మన దేశంలో వీటి పనితీరు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. కొన్ని అనాథాశ్రమాల్లో పిల్లలతో బిచ్చం ఎత్తించడం, వ్యభిచార కేంద్రాలకు తరలించడం, కనీస వసతులు కల్పించలేక మురికికూపాలుగా మారాయి. ట్రాఫిక్ కూడళ్లు, పర్యాటక ప్రాంతాలు, ప్రార్థన మందిరాల సమీపంలో బిక్షమెత్తుకుంటూ 10 12 ఏళ్ల వయస్సున్న చిన్నారులు కాసులు కురిపించే వస్తువులుగా మారుతున్నారు. వీరిని గుర్తించి సంరక్షించాల్సిన మహిళా శిశుసంక్షేమ విభాగం చూసీ చూడనట్లు వదిలేస్తోంది. అప్పుడప్పుడు స్వచ్ఛంద సంస్థలు చేపట్టే కార్యక్రమాల్లో బాలకార్మికులను గుర్తించి సంరక్షణ కేంద్రాలకు తరలిస్తున్నారు. అనాథ బాలికలకు గుణాత్మక విద్యను అందించాలన్న ఉద్దేశంతో ఏర్పాటైన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. దేశవ్యాప్తంగా అరవై వేల మంది చిన్నారులు సంరక్షణ కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. వీరిలో అత్యధికంగా పది వేల మందికి తమిళనాడులోని కేంద్రాలు ఆశ్రయం కల్పిస్తున్నాయి. మిషన్ వాత్సల్య పథకం కింద సంస్థాగత కేర్ హూవ్‌సులో ఉంటున్న పిల్లల సంఖ్య డిసెంబరు నాటికి తగ్గినప్పటికీ దేశవ్యాప్తంగా చైల్డ్‌కేర్ సంస్థల నెట్‌వర్క్ మరింత విస్తరించింది. తమిళనాడు వరుసగా మూడవ ఏడాది కూడా అత్యధిక సంఖ్యలో అనాథ పిల్లలకు కేర్ హూవ్‌సులో ఆశ్రయం కల్పించింది. దక్షిణాది రాష్ట్రాల్లో 202122లో 13,877 మంది పిల్లలు కేర్ హూవ్‌సులో తలదాచుకోగా, 202223లో ఆ సంఖ్య 7,785కు తగ్గింది. గత ఏడాది తెలంగాణ కేర్ హూవ్‌సులో 2,243 మంది అనాథలు తలదాచుకుంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ గుర్తింపు పొందిన అనాథశ్రమాలు 182 వరకు ఉన్నాయి. అనధికారికంగా సుమారు 500 వరకు ఉన్నట్లు అంచనా. ఇవన్నీ కూడా స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వమే నిర్వహించాలి. స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తే కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. అయితే చాలావరకు అనాథశ్రమాలు అక్రమ మార్గాల్లో పయనిస్తున్నాయి. పిల్లలను ఎరవేసి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నిస్తు న్నాయి. నిధులను సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. మన రాష్ట్రంలోని బాలసదనాలు (చిల్డ్రన్స్ హూం)కు పక్కాభవనాలు లేకపోవడంతో సమస్యలతో కూనరిల్లుతు న్నాయి. తాత్కాలిక భవనాలు, స్వచ్ఛంద సంస్థల నీడలో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. సకాలంలో నిధులు విడుదల కాకపోవడం, భూకేటాయింపులు లేకపోవడంతో బాలసదనాల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. నాలుగేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం 35 బాలసదనాలు మంజూరు చేసింది. ఇందులో 33 బాలికలు, రెండు బాలురకు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో సగానికిపైగా బాలసదనాలకు ఇప్పటికీ పునాదులు పడలేదు. మరికొన్ని నిధుల కొరతతో మధ్యలో ఆగిపోయాయి. రాష్ట్రంలో నాలుగు మాత్రమే సొంత భవనాల్లో కొనసాగుతున్నాయి.

# మరణం లేని మహావీరుడు బోస్






## జననం తప్ప మరణంలేని మహావీరుడు సుభాష్ చంద్రబోస్.

### జయంతి వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రణీత..

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** గురువారం పెద్దకల్వలలోని నోబెల్ పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని ఉత్సవాలు పాఠశాల కరస్పాండెంట్ ఎర్రోజు మోహన్ రాజా సూచనల మేరకుపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎర్రోజు ప్రణీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి , నెహ్రూ భగత్ సింగ్, స్వామీ వివేకానంద, తదితరుల వేశధారణలు సూపర్ అల్లుడు ఆకట్టుకున్నాయి. భారతదేశ ఆకారంలో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణీత మాట్లాడుతూ..., సాయుధ పోరాటాలవల్లే దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందని భావించి అజాద్ హిందుఫౌజ్ సంస్థను నెలకొల్పి అప్పటి యువకుల్లో దేశభక్తిని రగిలించిన భరతమాత ముద్దుబిడ్డ సుభాష్ చంద్రబోస్ అన్నారు. మరణంలేని మహావీరుడని కొనియాడారు. నిద్రావస్థలో ఉన్న భరతజాతిని బ్రిటీష్ సేనలను ఎదురించేలా ఉసిగొల్పిన ధీశాలి అని అన్నారు. ఆయన చూపిన ఉద్యమ మార్గం బ్రిటిష్ పాలకుల్లో వణుకు పుట్టించిందని, ఆయన తెగువ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి దోహదపడిందని తెలిపారు. దేశంకోసం అనేకమంది దేశభక్తులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలారని, వారి త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని నేడు మనం దేశాన్ని ఉగ్రవాదుల నుండి, జాతి వ్యతిరేకుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒకరి పైన ఉందని అన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు షబానా, సంపత్, రమ్య, శిరీష, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ బ్యాచ్ మెట్ కు సహాయం



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి:** టీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ సునీల్ కు 2012 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుళు అండగా నిలిచారు.రోడ్డు ప్రమాదంలో సునీల్ తలకు బలమైన గాయం కావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయం నుండి తప్పించారు. ప్రమాదంలో గాయపడిన తమతోటి బ్యాచ్ మేట్ కు వైద్య ఖర్చుల నిమిత్తం 2012 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుళ్లు విరాళాలుగా సేకరించిన రెండు లక్షల రూపాయలను బుధవారం పెద్దపల్లిలోని సునీల్ ఇంటి వద్ద వారి కుటుంబ సభ్యులకు అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న తమ తోటి బ్యాచ్ మేట్ కు అండగా నిలిచిన కానిస్టేబుల్ లను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు చంద్రశేఖర్,ప్రభాకర్,మహేందర్,సతీష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# గ్రామ సభలో గందరగోళం



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** మండలంలోని షేక్ పల్లిలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ గందరగోళంగా మారింది. గ్రామస్తులుసంక్షేమపథకాలపై అధికారులను నిలదీశారు. రుణమాఫీ సగంమంది రైతులకు కూడా పూర్తి చేయలేదని, స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు మొత్తం రైతు రుణమాఫీ చేశామని అబద్ధాలుచెప్పడం అలాగే రైతు భరోసా ఎన్నికల ముందు రూ. 15వేలు అనిచెప్పి 12వేలు ఇస్తామనడం రైతులను మోసగించడమేఅని మండిపడ్డారు. గ్యాస్ సబ్సిడీ కూడా చాలామంది లబ్దిదారులకు రావడంలేదని, రేషను కార్డులజాబితాలో అర్హుల పేర్లు చాలామంది వి లేవని అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు కలుగజేసుకుని అడ్డుతగలడంతో గ్రామస్తులకు నాయకులకు మధ్య వాగ్వాదంజరిగింది. ఏ హోదాలో కాంగ్రెస్ నాయకులు అధికారులు ప్రక్కన వేదికపై కూర్చోని దరఖాస్తు చేసుకున్న అందరికి అన్నీ ఇస్తామని చెప్పడం ఏంటని గ్రామస్తులుఅర్హుల పేర్లు గ్రామసభలోనే ప్రకటించాలని పట్టుబట్టారు. దీంతో 'గ్రామసభలో గందరగోళం ఏర్పడింది.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



### వనపర్తి ఆర్టీవో మానస

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా ::** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని క్రీడలు మానవ జీవితానికి విజయ రహస్యాలు అని వనపర్తి ఆర్టీవో మానస అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ లో రిపబ్లిక్ డే పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీవో మానస హాజరయ్యారు. కబడి, కోకో క్రీడలను ఆమె ప్రారంభించి ఇరు జట్ల కెప్టెన్లను పిలిచి టాస్ వేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో విద్యార్థులు రాణించాలని, చదువుతోపాటు క్రీడల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల గొప్పతనం గురించి క్రీడాకారులు తమ జీవితంలో సాధించిన విజయాలపై విద్యార్థులకు వివరిస్తూ పాఠశాలలు చదువుతో పాటు క్రీడలను కూడాఅందిస్తూ విద్యార్థులకు జీవితాలను అద్భుతంగా తీర్చిదిద్దే వికాస కేంద్రాలని ఆమె అన్నారు. ప్రతిరోజు ప్రతి విద్యార్థి కొంత సమయం క్రీడల కోసం కేటాయించాలని సూచించారు. ప్రతిరోజు ఆటలు ఆడడం వల్ల విద్యార్థులు రోజంతా ఉత్సాహంగా ఉండడంతో పాటు రక్తప్రసరణ బాగా జరుగుతుందని, దీంతో చురుకుగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి గొప్ప క్రీడాకారులు కావాలని కలలు కంటారు కానీ గొప్పగా కావాలంటే నిరంతర సాధన చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రయత్నాలు చేస్తేనే ప్రపంచ స్థాయి ఆటగాళ్లలో మీరు ఒకరు కావచ్చని, చరిత్రలు అందరూ చదువుతారు కానీ కొందరు మాత్రమే చరిత్రను సృష్టిస్తారని గుర్తు చేశారు. ఇవన్నీ గొప్ప ప్రయత్నాల ద్వారానే సాధ్యమవుతుందని విద్యార్థులకుఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి అబ్దుల్ అహ్మద్ ముబీన్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో జాతీయ రహదారి భద్రత మహోత్సవ కార్యక్రమం డిఎస్పీ శ్రీనివాస్, ఎస్సై శేఖర్ రెడ్డి నిర్వహించారు. సైకిల్ మోటార్, వెహికల్స్ (వాహనాలు) నడిపే వారితో ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ రహదారి భద్రతా మహోత్సవాల్లో భాగంగా తీసుకోవాలని జాగ్రత్తలు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, సీటు బెల్టు కంపల్సరిగా పెట్టుకోవాలని ,వాహనాలను అధిక స్పీటుతో, ఓవర్ లోడ్ తో నడపరాదని అక్కడికి వచ్చిన వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేటి యువతకు స్ఫూర్తి



### చంద్రబోస్ ఉద్యమబాటతోనే బ్రిటీష్ సైనికుల్లో వణుకు

### -చత్రపతి యువసేన అధ్యక్షుడు సతీష్..

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి:** మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి..నేను మీకు దేశాన్ని ఇస్తా అంటూ యువకుల్లో దేశభక్తిని రగిలించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపెట్టిన తెగువ నేటి యువతకు ఆదర్శమని చత్రపతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు శివంగారి సతీష్ అన్నారు. నేతాజీ 128వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సతీష్ మాట్లాడుతూ, నేతాజీ ఆశయ సాధనలో యువకులు ముందుండాలని ఆయన స్ఫూర్తితో భారతదేశ అభివృద్ధిలో ప్రతి యువకుడు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యపు అరాచకాలకు ఎదురు నిలబడి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిని నేతాజి నిజమైన భరతమాత ముద్దుబిడ్డ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శాల్వాజి తిరుమలరావు, శివంగారి రాజేష్, గిరినేని శ్రావణ్ రావు, బెజ్జంకి శ్రావణ్, హరీష్, అభినయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న జర్నలిస్ట్ కు ఆర్థిక సహాయం



### రూ.30,300, నిత్యావసర సరుకులు అందజేత.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో పరిశీలించిన వైద్య బృందం పరిస్థితి చేజారకుండ ఉండటానికి రాజశేఖర్ కుడి కాలును తొలగించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజశేఖర్ కుటుంబానికి చేయూతనందించేందుకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలు రూ. 30,300, గురువారం క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చింతకింది చంద్రమౌళి, నారాయణదాసు అశోక్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో తన స్వగ్రామం కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్నరాతుపల్లిలో రాజశేఖర్ ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా పెగడపల్లి సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ నిత్యావసర సరుకులు అందించి చేయూతనందించారు. ఇంకా దాతలెవరైనా ఉంటే రాజశేఖర్ కు అండగా ఉండటానికి ముందుకు రావాలని, నేరుగా ఆయన సెల్ నెంబరులో 9490099402 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సలహాదారు కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి బెజ్జంకి నరేష్, ఉపాధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, వీరమల్ల విద్యాసాగర్ రావు, సభ్యులు నసీర్, జిలకర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ చరిత్ర కీర్తి కిరీటం మన సుభాష్ చంద్రబోస్

### స్వర్ణకారసంఘం మాజీ అధ్యక్షులు కొండోజు గోపీనాథ్



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** జనవరి 23 సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు కొండోజు గోపీనాథ్ ఎ కే సంఘభనము లో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ భారతీయ చరిత్ర లో కీర్తి కిరీటం అని అన్నారు. భారతదేశ చరిత్ర పుటల్లో కీర్తి కిరిటాల్లనిలిచిపోయిన కొద్దిమంది ప్రముఖులలో మొట్టమొదటి వారు మన సుభాష్ చంద్రబోస్ అని,పరాయి దేశపు దాస్య శృంకలాలలో మగ్గుతున్న భారతదేశాన్ని విముక్తి కలిగించిన నాయకుడని, భారతీయులను ఉన్నత శిఖరాలకు బాటలు వేసిన గొప్ప మహా వ్యక్తి అని, వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజు గోపీనాథ్ అన్నారు.

# అర్హత గల ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ పథకాలు

**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని ఎంపీ ఓ నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలుఅర్హత గల ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందనిచేసుకున్న ప్రతి దరఖాస్తును పరిశీలించి అర్హత గల ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లిస్టులో పేరు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు తీసుకునేందుకు ప్రత్యేక కౌంటర్ కూడా ఏర్పాటు చేశామని వీటన్నింటినీ పరిశీలించి అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ, టి ఏ లత, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్,ఏఈఓ

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు ఘనంగా నివాళులు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** గురువారం బిజెపి వనపర్తి పట్టణ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 11వ వార్డు నాగవరం తండాలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ పరమ దేశభక్తుడు అపర మేధావి నేతాజీ సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం సాధించగలమని నమ్మి అజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి లక్షలాది మందిని నడిపించారని రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ,జపాన్ల సహకారంతో బ్రిటిష్ వలస పాలనకు చరమగీతం పాడడానికి పోరాటం కొనసాగించారని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2021 లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ దివస్ గా ప్రకటించారని ప్రతి ఏటా జనవరి 23న దేశవ్యాప్తంగా పరాక్రమ దివస్ నిర్వహించడం జరుగుతుందని నేతాజీ జయంతి వేడుక సందర్భంగా నేటి సమాజం ఆయుధ జీవితం నుంచి దేశభక్తి ధైర్యసహసాలు అలవర్చుకోవాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణం ఇప్పటికీ రహస్యంగానే ఉందని 1945 ఆగస్టు 18 టోక్యో వెళుతూ తైవాన్ విమాన ప్రమాదంలో మరణించారని పేర్కొంటారని జననమే తప్ప మరణం లేని మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం పురుషోత్తం రెడ్డి జ్యోతి రమణ కదిరే మధు జిల్లా నాయకులు భాశెట్టి శ్రీను సీతారాములు పెద్దిరాజు గోపీనాథ్ యాదవ్ కృష్ణ గౌడ్ పట్టణ నాయకులు రాజశేఖర్ గౌడ్ సంద వెంకటేష్ నల్లవోతుల అరవింద రవికుమార్ నవీన్ చారి గోవింద్ దుప్పల్లి వెంకటేష్ ఎద్దుల రాజు చాణక్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పథకాలు వర్తింప చేయాలి

## నయవంచనకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## కౌన్సిలర్ వాకిటి శ్రీధర్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణం 30 వ వార్డ్ లో బుధవారం నిర్వహించిన వార్డు సభ కార్యక్రమంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని స్థానిక కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వము సంవత్సరం నుంచి నయవంచనకు పాల్పడుతుందని ప్రజలకు వార్డు సభల గురించి సమాచారం అందించడం లో అధికారుల నిర్లక్ష్యం ప్రజాపాలన వార్డు సభ గ్రామసభలో భాగంగా ఈరోజు వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక 30 వార్డులో జరిగినటువంటి వార్డు సభలో వార్డు కమిటీ చైర్మన్గా సభకు అధ్యక్షత వహించిన స్థానిక కౌన్సిలర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జరిగిన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు వృద్ధాప్య పింఛన్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల కొరకు ఇప్పటికే మూడుసార్లు దరఖాస్తు తీసుకున్నారన్నారు మళ్లీ కొత్తగా వార్డు సబల పేరుతో కొత్త నాటకానికి తెర లేపారు అన్నారు అర్హులందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పింఛన్లు ఇవ్వాలని లేని ఎడల ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు అధికారుల నిర్లక్ష్యం వల్ల గతంలో నిర్వహించినటువంటి సర్వేలో దరఖాస్తుదారుల ఎంపికలో ఓపిక లేని అధికారులు సంప్రదించకుండానే అర్హులు కారని జాబితా తయారు చేశారు 152 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 40 మందిని మాత్రమే ఎంపిక చేశారని అసలైన పేద బడుగు బలహీన వర్గాలను విస్మరించారని సాక్ష్యంతో సహా గ్రామసభలో చూపించారు ఇప్పటికైనా అధికారులు మేల్కొని పేద ప్రజల ఆర్తిని అభ్యర్థించాలని కోరారు ఈరోజు జరిగినటువంటి వార్డు సభల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో మున్సిపల్ కమిషనర్ పూర్తిగా విఫలమయ్యారని గతంలో ప్రతి వార్డులో ప్రజలందరికీ సమాచారం అందించడానికి టామ్ టామ్ చేయించి మైకు ద్వారా ప్రచారం చేసి గ్రామసభకు రావాలని వార్డు సభకు రావాలని ఆహ్వానించేవారు మున్సిపల్ కమిషనర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లిన కూడా పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దరఖాస్తు చేసుకోలేని ప్రజలకు అన్యాయం జరుగుతే కమిషనర్ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తో పాటు వార్డు అధికారి అరుణ్ కుమార్ అశోక్ కుమార్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండీ ముక్తదార్ తిరుపతయ్య లక్ష్మి హిమబిందు మురళి రమన శివాజీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామసభల కాంగ్రెస్ నాయకుల సభలా ?



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** గ్రామసభల్లో కాంగ్రెస్ నాయకుల పెత్తనమేంటని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మూసనరసింహులు, జిల్లా కౌన్సిల్ సభ్యుడుకురువ

కృష్ణఅన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ఏ హోదా లేకున్న అధికారుల పక్కనవేదికపై కూర్చుంటూ అధికారుల మాదిరి వ్యవహరించడం ఎంతవరకు సమంజసంఅన్నారు. 100 రోజుల్లో 6గ్యారంటీలు అని చెప్పి సంవత్సరం గడచిపోయినా ఏ గ్యారంటీ సక్రమంగా అమలు కాలేదని, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలోఉంచుకొని' మరో మోసానికి తెరలేపారని గురువారంమండిపడ్డారు. అధికారులకు సముచిత గౌరవం ఇవ్వాలని ఈ మేరకు తహసీల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రంఅందించారు. కార్యక్రమంలో నాయకులు పవన్, మల్లేశ్, ఈశ్వర్, నరేశ్, రాము తదితరులు ఉన్నారు.

# రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల,దరఖాస్తుల స్వీకరణ.



**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 22. :** మందమర్రి మున్సిపాలిటి పరిధిలో 18వ వార్డు గాంధీ నగర్ మరియు ఒర్రెగడ్డ ప్రాంతంలో.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా.. మరో మూడు పథకాలను అందజేయనుంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,తెల్ల రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లు, కార్యక్రమాన్ని ప్రారంభించిన,పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎండి, జావిద్ ఖాన్,వార్డు ఇంచార్జ్ బూడిద శంకర్,వేముల శ్రీనివాస్,రెడ్డి ఐలయ్య, అలువాల వెంకటేష్, సమయ్యా,రాజు, గార్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం, వివేక్ వెంకటస్వామి, నేతృత్వంలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేయుటమే తన లక్ష్యంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదే విధంగా ప్రజల వద్దకు ప్రజా పాలన అందిచడమే తన లక్ష్యం కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన పేదల పార్టీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,రఘురాం వార్డు ఆఫీసర్ నిహారిక, ఆర్పి పద్మ, రమ తదితరులు పాల్గొననున్నారు.

# కమాన్ పూర్ గ్రామసభలో గంధరగోళం..



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతి కార్యాలయం ఆవరణలో గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో గందరగోళ పరిస్థితి నెలకుంది. నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాను అధికారులు చదువుతున్న సమయంలో చివరగా ఇందిరమ్మ నివాస స్థలం లేని వారి జాబితా చదివే ముందు ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజలు అధికారుల జాబితా తయారుపై తీవ్ర ఆగ్రహానికి వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు 3500 అయితే ఒక్క కమాన్పూర్మండలంలో అర్హులైన వారు 800 నుండి 800లకు పైగా ఉనానరంటూ ఎలా జాబితా పేరుతో పేర్లు చదువుతారని ప్రశ్నించారు. ఒక్క గ్రామ పంచాయతికి ఆ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే పరిస్థితి ఎట్టి పరిస్థితిలో లేదని, ప్రజలను అమాయకులను చేస్తూ.. వారి మనోభావాలతో ఎలా చెలగాటం ఆడుతారంటూ ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో చాల మంది అర్హులు ఉన్నప్పటికి వారి పేర్లు అర్హుల జాబితాలో లేవని, ఇలా అరకొర సమాచారంతో ప్రజా పాలన పేరిట గ్రామ సభలు నిర్వహిస్తూ ప్రజలను గారడి విద్యతో ప్రభుత్వం మోసం చేస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికైన నిజమైన అర్హులకే సంక్షేమ పథకాలు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న హైడ్రామా చేస్తున్నారని. ఆరోపించారు. అధికారులు- ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజల ఆందోళనలతో కమాన్ పూర్ ప్రజాపాలన గ్రామ సభ పూర్తి కాకముందే అర్ధంతరంగా ముగించేశారు. దీనిపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

**అర్హులమైనా... తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మహిళల నిరసన..!**

నివాసం ఉండడానికి స్వంత ఇండ్లు తమకు లేవని, అద్దె ఇండ్లలో నివసిస్తున్నామని, తమది పేదరికమైన కుటుంబాలని, అయినా మాకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హుల జాబితాలో తమ పేర్లు లేవని ఆవేదన చెందుతూ.. కమాన్ పూర్ గ్రామ పంచాయతి కార్యాలయంలో బైటాయించి పలువురు మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఒక్కోక్కరు తమ ఆవేధనను వెల్లడించారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని చెప్పిన ప్రభుత్వం తీరా ఇండ్లు లేని వారికి ఇండ్ల మంజూరు చేయకుండా దాటవేసే దోరణిని అవలంభించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకుంటే మరోమారు కమాన్పూర్ గ్రామ పంచాయతి కార్యాలయం ముందు నిరసన దీక్షకు దిగుతామాని.. మహిళలు అన్నారు.

**జూలపల్లిలో గందరగోళం మధ్య ప్రజా పాలన గ్రామ సభ..!**... కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గందరగోళం మధ్య ప్రజాపాలన గ్రామ సభ ప్రారంభమైంది. గ్రామ పంచాయతి కార్యాలయం ముందు గ్రామ సభకు ఏర్పాట్లు చేసినప్పటికి అధిక సంఖ్యలో ప్రజలు గ్రామ సభకు తరలివచ్చారు. వారందరు కూర్చోనే విధంగా ఏర్పాట్లు లేకపోవడంపై ప్రజలు, ప్రతిపోల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత సేపు తర్వాత ఎట్టకేలకు అరకొర వసతుల మధ్య ఏర్పాట్లు చేసి గ్రామ సభను అధికారులు, పోలీసుల బందోబస్తు మధ్య నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల అర్హులజాబితాపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్ తమ గ్రామంలోని అర్హులైన వారందరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు ఎంపిక చేయాలని కోరుతూ ఎంపీడీవోతో పాటు పలువురి అధికారుల కాళ్లపై పడి ప్రాదేయపడ్డారు. అధికారులను ప్రజలు సమావేశం నుండి వెళ్లకుండా అడ్డుకేనే ప్రయత్నం చేయగా పోలీసుల బందోబస్తు మధ్య వారిని గ్రామ సభ నుండి పంపించారు.

**పేరపల్లిలో.. అర్హుల జాబితాపై అభ్యంతరాలు..!** కమాన్ పూర్ మండలంలోని పేరపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో సైతం ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో ఇడ్లు ఉన్నవారి పేర్లే మళ్లీ ఉన్నాయని అసలుకే ఇండ్లు లేనే వారి పేర్లు లేవని గ్రామ సభలో అధికారుల ముందు పలువురు అర్హులైన లబ్దిదారులు వాపోయారు. ఇప్పటికైన పునః సర్వే చేసి అసలైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని కోరారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు




**అగ్నిధార న్యూస్ కామన్ పూర్ :** మండల కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ జన్మదిన కార్యక్రమాన్ని వన్ వరల్డ్ వన్ పీపుల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మొదలు వారు పాల్గొని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ పిల్లలతో ఆపిల్ కిడ్స్ స్కూల్ పిల్లలతో కార్యక్రమం నిర్వహించి వారికి బుక్స్ పెన్స్ ప్రముఖుల చేత అందించారు సుభాష్ చంద్రబోస్ లేకుంటే భారతదేశమే లేదు అనే నినాదంతో ఆయన అడుగుజాడల్లో దేశ ప్రజల అభివృద్ధి కోసం ప్రజలు నడవాలని వక్తలు కోరారు ఈ కార్యక్రమంలో రణవేణి లక్ష్మీనారాయణ ,బీసీ సంఘం నాయకుడు నల్లవెల్లి శంకర్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మట్ట నరసయ్య కోలేటి శివ అన్నవిని లక్ష్మీరాజం దాసరి రామచంద్రం గుడిసెల స్వామి బోనాల సత్యం గుర్రం లక్ష్మళ్ళు కలవల రాజేశం దాసరి రామస్వామి తో పాటు పలువురు పాల్గొన్నారు

# పెద్దమ్మ గుడికి విరాళం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్ :** స్థానిక కమాన్పూర్ గ్రామపంచాయతిలోని కిష్టంపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య ఆదేశాల మేరకు %=౦%. 10564/-(అక్షరాల పదివేల ఐదు వందల అరువై నాలుగు రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా కొలిపాక రాజయ్య మాట్లాడుతూ మేము ఏ కార్యక్రమం చేపట్టిన బోనాల వెంకటస్వామి తన వంతు సాయంగా తప్పకుండా ఆర్థిక సాయం ఎన్నో విధాలుగా అందజేశారని తెలియజేస్తూ ఆయనకు అలాగే వారి ఫౌండేషన్ సభ్యులకు తమ గుడి తరుపున అలాగే గుడి సభ్యుల తరుపున కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో కొలిపాక రాజయ్య, యాదగిరి వెంకటేష్ తోడేటి మహేందర్, తోడేటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాక స్మారక క్రికెట్ టోర్నమెంట్



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం జనవరి 23. :** మందమర్రి మండలం సారంగపల్లి గ్రామంలో జరిగే, స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాక) స్మారక క్రికెట్ టోర్న మెంట్ - 2025 కు, జరుగుతున్న సారం గపల్లి %డ% బొక్క లగుట్ట జట్టుకు టాస్ వేయడానికి ముఖ్యఅతిథిగా.. మందమర్రి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆకుల అంజి పాల్గొనడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ... క్రీడాలు యువతలో ప్రతిభను వెలికి తీయడంలో, సామాజిక విలువలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. క్రీడలతోపాటు వ్యక్తిత్వ వికాసానికి కృషి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా.. మేనేజ్మెంట్ సభ్యులు బచ్చలి రాములు,పెద్దపల్లి చంద్రకళ, ఎం.డి. తాజోద్దీన్, యాదగిరి మల్లేష్, లింగయ్య యాదవ్, రామగిరి కుమార్ స్వామి మాట్లాడుతూ...స్వర్గీయ గడ్డం వెంకటస్వామి క్రికెట్ టోర్నమెంట్ 2025 ను సారంగపల్లిలో నిర్వహించడం వలన, మందమర్రి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల యువతను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. ఇరువర్గాల జట్టు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇల్లందు క్లబ్ లో.. ఘనంగా బొమ్మల కొలువు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం జనవరి 23.:** గురువారం రోజున,ఇల్లందు క్లబ్ లో మందమర్రి ఏరియ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు జి.స్వరూప రాణి దేవేందర్,అధ్యక్షతన బొమ్మల కొలువు కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో..ముఖ్య అతిథులుగా శారద బలరాం (సీ ఎం డీ), సునీత వెంకటేశ్వర్ రెడ్డి ( డైరెక్టర్ పి. పి) పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో.. నృత్యాలు నాటికలు పలువురుని అలరించాయి.అనంతరం లేడీస్ క్లబ్ నిర్వహించినటువంటి ఆటలు,ముగ్గులు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పల్లెటూరి వాతావరణం,మంచే, గోశాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ, కవిత ట్రెజరర్,జాయింట్ సెక్రెటరీ సుజాత, ఉర్మిల గేమ్స్ సెక్రటరీ, సుప్రియ, సుల్తానా కమిటీ మెంబర్,లేడీస్ క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

# దర్గా గంధోత్సవంలో పాల్గొననున్న సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నేడు వెల్దండ మండలం భైరాపూర్ గ్రామంలోని సైదులు దర్గా గంధం కర్యక్రమం లో పాల్గొననున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మధ్యాహ్నం 03:00 గం.లకు విచ్చేస్తున్నారు కావున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు మరియు అందుబాటులో ఉన్న స్థానిక నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, అందరూ పాల్గొనలని కోరారు.

# 19 వ వార్డు లో ప్రజాపాలన సభలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో 19 వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్ మరియు మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం అలాగే మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ మహమూద్ పాల్గొని మన ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సంక్షేమ పథకాల సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక వివరాలు మరియు కొత్తగా దరఖాస్తు చేసుకునే వారి నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. అలాగే రేషన్ కార్డు లకు సంబంధించి మరియు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ఇంతటితో పూర్తయినట్టుగా కాదు దరఖాస్తులను నిరంతర ప్రక్రియ కింద మళ్ళీ కూడా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

## గిరిజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్.



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి):** కడ్తాల్ మండలంలోని పలు మృతుల కుటుంబాలను జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది .కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన దేవరీ శాంతమ్మ, కుమ్మరి లక్ష్మయ్య, మృతదేహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం సిద్ది గారి శివ దశదినకర్మ కార్యంలో పాల్గొన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున మూడు కుటుంబాలకు అందించగా కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సిద్ధిగారి శివ కుటుంబానికి 30000 ఆర్థిక సహాయం అందించారు. అనంతరం రావిచెడు గ్రామానికి చెందిన కుమ్మరి మల్లయ్య హార్ట్ ఎటాక్ తో మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి మల్లయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో, డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ ఎంపీటీసీ కుమార్, రైతు సమితి అధ్యక్షులు నరసింహ, బాలకృష్ణ ,మాజీ ఏఎంసీ డైరెక్టర్ లాయక్ ఆలీ, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, మాజీ వార్డు సభ్యులు గణేష్, నాయకులు అంజి, జితేందర్ రెడ్డి , రమేష్, పవన్, కృష్ణ, శ్రీకాంత్ ,రమేష్, సురేష్, దాసు, వెంకటేష్, శివ, యాదయ్య, శ్రీశైలం ,సైదులు , టిక్ ,లాల్, కృష్ణ కుమార్, ఇమ్రాన్ ,మల్లేష్, శ్రీను ,రాజా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు భరోసా



## తెలంగాణ టాస్క్ సి ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తల్ మండలం గోవిందా పల్లి గ్రామ పంచాయతీకి చెందిన నరేందర్, మనీషా అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందడం జరిగింది. టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా బాధితులు సభవత్ నరేందర్ కి 36,000 మరియు నేనావత్ మనీషా కి 60,000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయయ నిధి భరోసా చెక్కులు బాధితులకు అందజేయడం జరిగింది. అనంతరం బాధితులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తెలిపారుఈ కార్యక్రమం లో, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సభవత్ మల్లేష్, సికిందర్, భాస్కర్, కుమార్,బిచ్చమ్, మల్లేష్, రాములు, సోమ్లా, బద్రు, పాల్గొన్నారు.

# ఘనంగా స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి




**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** స్వాతంత్ర్య సమరయోధుడు. ఆజాద్ హింద్ ఫౌజ్ నిర్మాత, జైహింద్ నినాద నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ. జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిఫా, మరియు నేషనల్ యూత్ ప్రాజెక్టు ఆద్వర్యంలో శారద నగర్ లోని ప్రభుత్వ బాలికల కళాశాల యందు ఇన్చార్జి ప్రిన్సిపాల్ . రాజేందర్ గ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్నేహ సాహితి గ్రంథాలయం వ్యవస్థాపక అధ్యక్షులు ఏలేశ్వరం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. దేశంకోసం ప్రాణాలర్పించిన యోధుడు, సర్వం త్యాగం చేసిన మహానుభావుడు, భారత మాత దాస్యశృంకలాలను తెంచిన వీర పుత్రుడు, మనందరికీ ఆదర్శప్రాయుడు అనీ, నేటి యువతకు ప్రేరణ, వారి దేశ భక్తి మార్గంలో ముందుకు సాగాలని, స్వార్థం, సంకుచిత స్వభావాన్ని , విడనాడాలని విద్యార్థులకు,పిలుపునిచ్చారు. పదవుల కాంక్ష లేని నాయకుడు నేతాజీ, అన్యాయాలను ఎదిరించి పోరాడాలి, అవినీతి, అరాచకాల, ఉన్మాదా నికి, నిరుద్యోగ నిర్మూలనకు, దేశ సమైక్యతకు,మతసామరస్యానికి, కృషీ చేయాలని సందేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు,రాష్ట్ర అధ్యక్షులు కె. యాదవ రాజు పాల్గొని నేతాజీ చిత్ర పటానికి పూల మాల సమర్పించి ఘననివాలులు, అర్పించారు.

# తెలంగాణకు భారీ పెట్టుబడులు



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు.

## తెలంగాణ ఐ టి శాఖ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** గత వారం రోజులుగా విదేశీ పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రాబట్టుకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఐటి శాఖ టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఒక పత్రిక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో నిరుద్యోగుల ఉపాధి కల్పన కై వివిధ రకాల కంపెనీల కోసం 45,500 కోట్ల పెట్టుబడులకు సన్ మెట్రో కెమికల్స్ రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకుంది అన్నారు. ఇందులో భాగంగా ఆ కంపెనీ స్టోరేజ్ పవర్, సోలార్ పవర్ ప్రాజెక్ట్, చేపట్టనుంది అని అదేవిధంగా నిరుద్యోగుల కోసం ఉపాధి కల్పనకై రాష్ట్రంలో వివిధ కంపెనీలకు పెట్టుబడులు తీసుకురావడానికి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర నిరుద్యోగుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా బోస్ జయంతి వేడుకలు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం పెద్ద బొంకూర్ గ్రామంలో మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.,..సుభాష్ చంద్రబోస్,సాయుధ పోరాటాలవల్లే దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందని భావించి అజాద్ హిందుఫౌజ్ సంస్థను నెలకొల్పి అప్పటి యువకుల్లో దేశభక్తిని రగిలించిన భరతమాత ముద్దుబిడ్డ సుభాష్ చంద్రబోస్ అన్నారు. మరణంలేని మహావీరుడని కొనియాడారు. నిద్రావస్థలో ఉన్న భరతజాతిని బ్రిటీష్ సేనలను ఎదురించేలా ఉసిగొల్పిన ధీశాలి అని అన్నారు. ఆయన చూపిన ఉద్యమ మార్గం బ్రిటిష్ పాలకుల్లో వణుకు పుట్టించిందని, ఆయన తెగువ దేశానికి స్వాత్రంత్ర్యం రావడానికి దోహదపడిందని తెలిపారు. దేశంకోసం అనేకమంది దేశభక్తులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలారని, వారి త్యాగాల ఫలితంగా సిద్దించిన స్వాతంత్ర్యాన్ని నేడు మనం దేశాన్ని ఉగ్రవాదుల నుండి, జాతి వ్యతిరేకుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒకరి పైన ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో కలవేన రవి, మిట్టపల్లి నరేష్, కలవేన సతీష్, బొంగాని వెంకటేష్, ఎనగందుల శ్రీనివాస్, ప్రణయ్ యాదవ్, నర్ల అనిల్,నల్లవెల్లి జైపాల్, గుడాల శ్రావణ్,నర్ర సంపత్, బండి హరి కృష్ణ పాల్గొన్నారు..

# చంద్రగిరి శ్రీనాథ్ జన్మదినం సందర్భంగా అన్నదానం

## తబితా ఆశ్రమంలో పిల్లలకు రగ్గులు పంపిణి

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** గోదావరిఖని ప్రాంతంలోని విఠల్ నగర్ నివాసి అయిన యువకుడు చంద్రగిరి శ్రీనాథ్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందడం జరిగిందని, నేడు శ్రీనాథ్ జన్మదినం సందర్భంగా వారి జ్ఞాపకార్థం కొరకు రామగుండం తబితా ఆశ్రమంలోని పిల్లలందరికి కుటుంబ సభ్యులు మద్దెల దినేష్ సౌజన్య గార్లు రగ్గులు అందజేసి అనంతరం భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం మద్దెల దినేష్ సౌజన్య గార్లు మాట్లాడుతూ చంద్రగిరి శ్రీనాథ్ కల్మషం లేని వ్యక్తి అని అందరితో మంచిగా ఉండే వాడని, సమాజాన్ని ప్రేమించేవాడని, ముఖ్యంగా నిరాశ్రాయులకు, నిరుపేదలకు, అన్నర్థులకు నిరంతరం తన వంతు సహాయ సహకారాలు అందించేవారని, తబితా ఆశ్రమంతో వీడదియని అనుబంధం అని అలాంటి వ్యక్తి ఆయన శ్రీనాథ్ మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ప్రతి ఏటా తన జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ కార్యక్రమాల చేసుకునే వాడని ఈసారి జన్మదినం రోజున మన మధ్య లేకపోవడంతో కుటుంబ సభ్యులంతా దుఃఖసాగరంలో మునుగిపోయారన్నారు. పిల్లలందరికీ రగ్గులు పంపిణీ చేసి అనంతరం భోజనాలు వడ్డించడం జరిగిందన్నారు.

# సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగే ప్రక్రియ



## ఎంపి మల్లు రవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, సాగు చేసే ప్రతి ఎకరాకు రైతు భరోసా అందిస్తామని, గత నాయకుల తప్పిదం వల్లనే సంక్షేమ పథకాల్లో జాప్యం జరుగుతుందనిఎంపి మల్లు రవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మైసిగండి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, గ్రామంలోని పలు సమస్యలను విద్యుత్, సీసీ రోడ్లు, వాటర్ ట్యాంక్, మహిళా భవనం పై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను అర్హత పొందిన ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందించే విధంగా అధికారులు కృషి చేయాలని, పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని, రేషన్ కార్డు రైతు భరోసా నిరంతర ప్రక్రియ అని వారు ఇచ్చే దరఖాస్తులను పరిశీలించి తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం కల్వకుర్తి మండలం కురుమిద్ద గ్రామంలో మూడవరోజు ప్రజా పరిపాలన గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిజమైన అర్హులకు ప్రభుత్వం కచ్చితంగా న్యాయం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ,పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,ఎంపీడీవో వెంకట్ రాములు, తహసిల్దార్ ఇబ్రహీం, వ్యవసాయ శాఖ ఏఈ ప్రసన్న, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో మనకోసం కిషోర్ మాతృ మూర్తి తలసాని యాదమ్మ దశదిన కార్యక్రమంలో పలువురు పాల్గొని తలసాని యాదమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. తలుసాని యాదమ్మ భర్త రిటైడ్ ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి, కుమారులైన కిషోర్, కిరణ్ లు కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .అనంతరం గ్రామంలోని 100 మంది పేద ప్రజలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు గ్రామ ప్రజలు రైతులు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి.

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలు ఘన%శీ%గా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,స్వతంత్ర సమరంలో ఎన్నో పోరాటాలు చేసి స్వతంత్రం రావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గుప్తా, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు తాలూకా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎం డి అజీమ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి, మల్లేష్ , దేశనాయక్, శీను, చందు, చెన్నయ్య,పాల్గొన్నారు.

# గోలివాడ ప్రదీప్ కుమార్ కు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు

### ఆవిష్కరణల్లో ప్రదీప్ ఐడియాలు అదుర్స్
### ఆకట్టుకున్న వాటర్ సైకిల్ ఆవిష్కరణ
### అవార్డుకు ఎంపిక చేసిన టీజీఐసీ సంస్థ



**అగ్ని ధార న్యూస్,( రామగుండం ):** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర యువకుడు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు -2025కు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఇన్నోవేషన్ సెల్(టీజీఐసి) ద్వారా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రాంతాల నుండి వచ్చిన యువకులను ప్రోత్సహిస్తోంది. ప్రజలకు ఉపయోగపడే వస్తువులను కొత్తగా ఆవిష్కరణ చేసిన యువతకు ఈ ఏడాది విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు-2025లను ఇస్తోంది. ఈ అవార్డుకు రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర ఎన్నికయ్యాడు. వినూత్నంగా ఆకట్టుకునే వాటర్ సైకిల్ ను తయారు చేశాడు. పర్యాటక రంగానికి, మత్స్యకారులకు, ప్రజల ఆరోగ్యం కోసం ఈ ఆవిష్కరణ ఉపయోగపడుతుందని టీజీఐసి గుర్తించింది. వాటర్ సైకిల్ ఆవిష్కరణకు శ్రీకారం చుట్టిన గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్రను అభినందించిన టీజీఐసి, విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు-2025కు ప్రదీప్ కుమార్ ను ఎంపిక చేసిందని ఎల్లంపల్లి గ్రామకార్యదర్శి సాగర్ తెలిపారు. జనవరి 26న అవార్డు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర ఈ అవార్డు గెలుచుకోవడం పై ఎల్లంపల్లి మాజీ సర్పంచ్ గుమ్ముల రవిందర్, గ్రామస్తులు ధర్మాజీ శ్రీనివాస్, ధర్మాజీ కుమార్, గుమ్ముల శ్రీకాంత్, గోలివాడ శేఖర్, కంది విజయ్ కుమార్, నున్న అజయ్ కుమార్, సంతోష్, కిషోర్ , రాజు కుమార్ తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేసారు.

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### బల్దియా చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

**జగిత్యాల :** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని బల్దియా చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో ఒకేషనల్ నేతాజీ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి -లక్ష్మణ్ హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులకు మంచి పునాది ఇవ్వడంలో ఉపాధ్యాయ బృందం కృషి ఎనలేనిదని, విద్యార్థులు గొప్ప ఎత్తులకు ఎదిగి ఉపాధ్యాయుల పేరుని నిలబెట్టాలని సూచించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని,విద్యార్థులు బాధ్యతతో వ్యవహరిస్తూ చదువుపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. విద్యార్థులు చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పిలుపు నిచ్చారు. సమావేశంలో విద్యార్థులు నృత్యాలు, ఆట పాటలతో అలరించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సింగం భాస్కర్, బలరామ కృష్ణ,మనాపూర్ రాజనర్సయ్య ,సత్యనారాయణ రావు, బి గంగాధర్, నేతాజీ జూనియర్ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు,

## పెండింగ్ బిల్లులకోసం కమిషన్ చెల్లించాల్సివుంది

### ఏసీబీకి పిర్యాదు చేసిన మాజీ సర్పంచులు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణ రావు ఆఫీసులో అధికారులు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటే 9% నుంచి 12% వరకు అధిక కమిషన్ డబ్బులు చెల్లించాలని వేధిస్తున్నారంటూ తెలంగాణ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్ గౌడ్ ఆరోపించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఎఃఃః ఆఫీస్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తమ ఫిర్యాదును సుమోట కేసుగా పరిగణనలోకి తీసుకుని విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సర్పంచులు కమిషన్లు చెల్లించే పరిస్థితుల్లో లేనందుకే మా బిల్లు ఇవ్వడం లేదన్నారు.

## వివాదంలో సింగర్ మధు ప్రియ

**కరీంనగర్ :** ప్రముఖ సింగర్ మధుప్రియ వివాదంలో చిక్కుతుంది. ఆమెపై హిందువులు, బీజేపీ నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. సింగర్ ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ప్రస్తుతం సినిమా సాంగ్స్ తో పాటు ప్రైవేట్ ఆల్బమ్స్ కూడా చేస్తోంది మధు ప్రియ. అయితే తాజాగా తన ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ ను భూపాలపల్లి జిల్లా కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో షూటి చేయడం వివాదానికి దారి తీసింది. అది కూడా భక్తులు దర్శనానికి రాకుండా గుడి తలుపులు మూసేసి గర్భగుడిలో సాంగ్ షూటింగ్ జరపడం తీవ్ర విమర్శలకు తావిచ్చింది. మధు ప్రియ తీరుపై పలువురు భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గర్భగుడిలో సాంగ్ షూట్‌కు అనుమతి ఎవరు ఇచ్చారంటూ బీజేపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఆమెను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆలయంలో మధు ప్రియ పాట పాడుతున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దేవాలయంలో ఫొటోలు తీయడానికి అనుమతి లేనప్పుడు మధుప్రియ గర్భగుడిలోకి ఎలా వెళ్లిందని భక్తులు ఆలయ సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. మధుప్రియతో పాటు ఆలయ అధికారులు భక్తుల మనోభావాలను దెబ్బతీశారంటూ మండి పడుతున్నారు.చాలా వరకు ఆలయాల్లో ఫొటోలు, వీడియోలు తీయడంపై నిషేధం ఉంది. అలాగే కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలోనూ ఫొటోలు, వీడియోలు తీయడానికి అనుమతి లేదు. అయితే మధుప్రియ తో పాటు ఆమె బృందం ఏకంగా గర్భగుడిలోకి వెళ్లి పాటను చిత్రీకరించినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.

## అధికారులు మారాలి

**హైదరాబాద్ :** రోడ్లు వెడల్పు నేపథ్యంలో అడ్డగోలుగా కూల్చివేతలకు అధికారులు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే దానం నాగేందర్. అధికారులు ఏకపక్షంగా కూల్చివేతలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ విషయాన్ని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్తాన్నారు. ఇలా చేస్తే రోజూవారి వ్యాపారాలు చేసుకునే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రోడ్డుపై వ్యాపారాలు పెట్టుకుని జీవితం సాగిస్తున్న వారి శాపనార్థాలు మంచిది కావన్నారు. అధికారులు మరోలా చేస్తున్నారని మనసులోని మాట బయట పెట్టారు. ఇలా కూల్చివేస్తే రోజువారీ వ్యాపారం చేసుకునేవాళ్ల పరిస్థితి ఏంటన్నారు. ఈ క్రమంలో కుమారి ఆంటీ విషయాన్ని గుర్తు చేశారు.అలాంటి పాలసీ గనుక తీసుకుంటే, తొలుత ఓల్డ్ సిటీ నుంచి మొదలు పెట్టాలన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం ...

### పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య
### ఫిబ్రవరి 1, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి.
### మరిన్ని వివరాలకు హెల్ప్ డెస్క్ నెంబర్ 18005985459 ను సంప్రదించాలి.



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, జనవరి -23:** గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని , ఫిబ్రవరి 1, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఆర్డిఓ బి. గంగయ్య గురుకులాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డిఓ బి.గంగయ్య మాట్లాడుతూ, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి గురుకుల ప్రవేశాల కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు, ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతులలో ఖాళీల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతి ప్రవేశాలు, టి.జి. టి.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్ ఖమ్మం పరిగి ఎస్ఓఈ లలో 8వ తరగతి ప్రవేశాలు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్స్ లలో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానించి నట్లు తెలిపారు.

పెద్దపల్లి డివిజన్ పరిధిలోని 11 గురుకులాల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు వచ్చే విధంగా పాఠశాలల్లోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆర్డిఓ తెలిపారు. ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన సర్టిఫికెట్లను విద్యార్థులకు దరఖాస్తు చేసుకున్న వెంటనే అందించే విధంగా తహసిల్దారులు పనిచేయాలని సూచించారు.ఆసక్తి గలవారు ఫిబ్రవరి 1 లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని, అన్నారు. గురుకులల్లో ప్రవేశాలకు సంబంధించి కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారని, మరిన్ని వివరాలకు హెల్ప్ డెస్క్ నెంబర్ 18005985459 ను సంప్రదించాలని అన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం



**జగిత్యాల :** అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని ఎమ్మెల్యే జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని 17,18,22,23,24,38 వార్డుల్లో టియూ ఎఫ్ఐడిసి నిధులు రూపాయలు 1 కోటి 3 లక్షలతో ఆయా వార్డులలో అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తోకలసి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అర్హులను గుర్తించేందుకు పట్టణాల్లో వార్డు సభలు, గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు..ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఈ నాలుగు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని తెలిపారు. వార్డు సభల ద్వారా దరఖాస్తు చేసుకోలేనివారు, ఈ నెల 26 తర్వాత ఎప్పుడైనా మండల కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాలకు వెళ్లి.. తమ సంబంధింత పత్రాలను జత చేసి దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర పథకాలు ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేసి అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని, గ్రామ సభలలో లబ్ధిదారులు జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు గురి కావలిసిన అవసరం లేదని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని అన్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని చైర్ పర్సన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు పద్మ సింగరావు,చుక్క నవీన్,పులి రమ,జుంబర్తి రాజ్ కుమార్,గుర్రం రాము,దాసరి లావణ్య ప్రవీణ్, ఏఈ అనిల్, నాయకులు వీర బత్తిని శ్రీనివాస్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, పోతునుక మహేష్, దుమాల రాజ్ కుమార్,నాయకులు, వార్డు ప్రజలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లిస్టుల్లో పేర్లు లేనివారికి బిగ్ రిలీఫ్



**హైదరాబాద్ :** తెలంగాణ వ్యాప్తంగా హడావుడి నెలకొంది. జనవరి 26న నాలుగు సంక్షేమ పథకాల అమలు నేపథ్యం లో.. గ్రామ, వార్డు సభలతో రాష్ట్రవ్యాప్తంగా సందడి వాతావరణం ఏర్పడింది. అయితే.. రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను అధికారులు చదివి వినిపిస్తున్నారు. అయితే.. ప్రజాపాలన సమయంలో, కుల గణన సమయంలో ఇచ్చిన వివరాల ప్రకరమే జాబితాలు తయారు చేస్తామని చెప్పిన సర్కార్.. జాబితాల్లో మాత్రం అర్హులందరి పేర్లు ప్రకటించకపోవటంతో పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తమ పేర్లు ఎందుకు రాలేదని అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. అయితే.. అర్హులైన వారి పేర్లు జాబితాల్లో రాకపోతే ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మళ్లీ దరఖాస్తులు ఇస్తే పరిశీలిస్తామని అధికారులు చెప్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చివరి లబ్ధిదారుడికి కూడా సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఈ క్రమంలోనే.. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోసారి భరోసా ఇచ్చారు. ఐదేళ్ల పాటు ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటామని.. పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే.. ప్రచారంలో ఉన్న జాబితా ఫైనల్ లిస్ట్ కాదని.. అవి కేవలం వెరిఫికేషన్ కోసం మాత్రమేనని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.ఇదే క్రమంలో.. బీఆర్ఎస్ అధ్యయన కమిటీపై ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో కేవలం 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చినట్టుగా మంత్రి గుర్తుచేశారు. కానీ.. తాము మాత్రం లక్షల్లో ఇవ్వబోతున్నట్లు వివరించారు.కొత్త రేషన్ కార్డుల జారీపై గ్రామాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టి.. ప్రజలకు వాస్తవాలు వివరించాలని ప్రజా ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. జనవరి 26 వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలంగాణలోని అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందే వరకూ కొనసాగిస్తామని వెల్లడించారు. సామాజిక ఆర్థిక సర్వే, ప్రజా పాలన దరఖాస్తులు, కులగణనతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో గతంలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. మరోవైపు.. కృష్ణా జలాలపై కూడా అబద్ధాలు చెబుతున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.మనకు రావాల్సిన నీళ్లను.. బీఆర్ఎస్ ప్రభుత్వం వాళ్లకి అన్యాయంగా అప్పగించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై నిప్పులు చెరిగిన కేటీఆర్



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. దావోస్ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి తనను ఐటీ ఉద్యోగి అంటూ మాట్లాడడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. తనను ఒక ఐటీ ఉద్యోగి అంటూ తక్కువ చేసి మాట్లాడొచ్చని అనుకునేవాళ్లకు ఒకటే చెప్పదలుచుకున్నా. ఐటీ పరిశ్రమలలో ఉండాలంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకితభావం అనేవి ఎంతో అవసరం అని మాజీ మంత్రి చెప్పారు. కానీ డబ్బులతో ఎమ్మెల్యేలను కొనడానికి, ఢిల్లీ బాసులకి డబ్బుల సంచులు పంపడానికి ఇవేమీ అవసరం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈసందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ ఉద్యోగులు ఎంతో కష్టపడి వారి జీవనోపాధిని పొందుతున్నారు. ఐటీ, ఐటీ అనుబంధ సంస్థల్లో ఉన్న అక్కా చెల్లెళ్లకు, అన్నా తమ్ముళ్లకు సలాం. మీ మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక. మీరు లేకుంటే ప్రగతి రథచక్రాలు ఆగిపోతాయి.మీ విద్యార్హతలు, నిబద్ధతకు కొందరు యాక్సిడెంటల్ రాజకీయ నాయకులు సరితూగరు. అలాంటి వాళ్లు ప్రవేశపెట్టే అనాలోచిత విధానాలకు మనం భారీ మూల్యం చెల్లించుకుంటున్నాం. నా విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఐటీలో నా నేపథ్యం, ముఖ్యంగా ఐటీ రంగంలో ఉన్న ఉద్యోగులు నాకు ఎప్పటికీ గర్వకారణం అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. కాగా దావోస్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ. తాను పొలిటీషియన్‌ను కాబట్టి పాలసీ మేకర్‌లాగా ఉంటానని, కేటీఆర్ ఐటీ ఉద్యోగం చేశారు కాబట్టి ఆయన ఆలోచనలు ఓ ఉద్యోగి లాగానే ఉంటాయని వ్యాఖ్యానించారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com